www.vishalabharati.com
epaper:vishalabharati.com

సోమవారం, హైదరాబాద్
24.06.2024
సంపుటి:2 సంచిక:250

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక



# ఢిల్లీకి రేవంత్

- మంత్రి వర్గ విస్తరణపై చర్చించే అవకాశం
- బీఆర్ఎస్ నుంచి చేరిన వారికి మినిస్ట్రీలు
- కొత్త పీసీసీ చీఫ్ ఎంపికపై కూడా?
- కార్పొరేషన్ పదవులపై కూడా చర్చ

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
పార్లమెంట్ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరయ్యేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ వెళ్లనున్నారు. సోమవారం, మంగళవారం దిల్లీలో ఉండనున్న సీఎం.. పార్టీ పెద్దలతో సమావేశం కానున్నారు. మంత్రిమండలి విస్తరణ, పీసీసీ అధ్యక్షుడి ఎంపిక తదితర అంశాలపై చర్చించే అవకాశముంది. పార్లమెంట్‌లో ప్రస్తావించాల్సిన రాష్ట్రానికి చెందిన అంశాలపై ఎంపీలకు సీఎం దిశా నిర్దేశం చేయనున్నారు. కార్పొరేషన్ పదవులపై కూడా

..మిగతా 2 లో

# పాలన నిల్.. ఆర్భాటం ఫుల్

## మోదీ 3.0 పాలనపై సర్వత్ర ఆందోళన



- వరుస రైలు ప్రమాదాలు.. పేపర్ లీకేజీలు
- తొమ్మిదేండ్ల పాలనలో ఆర్థికం అస్తవ్యస్తం
- రాష్ట్రాల్లో గవర్నర్ వ్యవస్థ దుర్వినియోగం
- సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా బీజేపీ పాలన
- ప్రజాస్వామ్య విలువలకు తూట్లు
- కార్పొరేటు శక్తులకే అందలం
- ప్రశ్నించినవారినపై అక్రమ కేసులు
- పేదల ఇండ్లపై బుల్డోజర్లతో దాడులు
- విశ్వసనీయతను కోల్పోయిన రాజ్యాంగ సంస్థలు
- విదేశీ బ్యాంకుల్లో పెరిగిన హవాలా సొమ్ము
- బూటకపు నినాదాలతో కాలయాపన

> “ దేశాన్ని పూర్తిగా అంధకారంలోకి నెట్టేసే విధంగా మోదీ 3.0 పాలన మొదలయ్యింది. దేశ పరిస్థితి పెనం మీది నుండి పొయ్యిలో పడినట్లయ్యింది. వరుస ఘోర రైలు ప్రమాదాలు... పేపర్ లీకేజీ స్కామ్ లు... ఉగ్రవాద ముప్పు... ఆర్థికం అస్తవ్యస్తం... ఇలా మోదీ పాలన నిల్.. ప్రచార ఆర్భాటం ఫుల్ అన్న తీరుగా మారింది.

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
దేశం అభివృద్ధి చెందిందని ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు గత తొమ్మిదేండ్ల మోదీ పాలనను పరిశీలిస్తే వైఫల్యాలే తప్ప మరేం కనిపించదు. నిజానికి దేశ ప్రజలు కాంగ్రెస్ సుదీర్ఘ పాలనాతీరుతో విసిగిపోయి ఉన్న సమయంలో బీజేపీ ఆశాకిరణంలా కనిపించింది. మోదీ నాయకత్వంలో గుజరాత్ అవినీతిరహిత, సమర్థ, అభివృద్ధి మాడల్‌పై జరిగిన ప్రచార హోరులో ప్రజలు బీజేపీపై అనేక ఆశలు, నమ్మకాలు పెట్టుకున్నారు. సామాజిక, ఆర్థికరంగాల్లో భారతదేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆశించారు. అందుకే, రెండుసార్లు అధికారం కట్టబెట్టారు. కానీ బీజేపీ పాలనలో ప్రజల బతుకులు ‘పెనంపై నుంచి పొయ్యిలోకి ’ జారిన చందంగా తయారయ్యాయి.

**మానవ హక్కులపై పెరిగిన దాడులు**
బీజేపీ పాలనలో సమాఖ్య స్ఫూర్తికి ఘోరంగా విఘాతం కలిగింది. విపక్ష రాష్ట్రాల్లో గవర్నర్ వ్యవస్థ అనవసర జోక్యం విమర్శలకు నిలయమైంది. మోదీ తొమ్మిదేండ్ల పాలనలో దేశం అన్నిరంగాల్లో అధోగతి పాలైంది. ప్రజాస్వామ్య విలువలు, మీడియా స్వేచ్ఛ నశించాయి. రాజ్యాంగం తన ప్రజలకు

..మిగతా 2 లో



## డిసెంబర్ వరకు జాతీయ రహదారిపై
# ఫ్లైఓవర్ పూర్తి చేయిస్తా
- మంత్రి కోమటిరెడ్డి

- 400 కోట్లతో బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుతో 80 వేల ఎకరాలకు నీళ్లు అందిస్తాం
- రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఒకే దఫా చేస్తాం
- చిట్యాలలో జూనియర్ కాలేజీ, 50 పడకల ఆసుపత్రి ఏర్పాటు

..మిగతా 2 లో




## వీర వనితలూ....
# మీకు హ్యాట్సాఫ్

- కబేళాకు తరలిస్తున్న గోవులను అడ్డుకున్న మహిళలకు బండి అభినందన
- వారితో కలిసి భోజనం చేసిన కేంద్ర మంత్రి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో ;**
వీరోచితంగా అడ్డుకుని పోలీసులకు పట్టిచ్చిన మహిళలు వనిత మైథిలి, సునీతను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదివారం వారిని కలిసి అభినందించారు. వీర వనితలంటూ కితాబిచ్చారు. గోవులను కాపాడటంతపై హ్యాట్సాఫ్ చెప్పారు. ఈనెల 15న ఓల్డ్ మలక్ పేటలోని రెండు వాహనాల్లో గోమాతలను తరలిస్తుండగా మైథిలి, సునీత ఇద్దరూ వాహనాలపైకి ఎక్కి అడ్డుకున్న సంగతి తెలిసిందే. దాదాపు 200 మంది మూకలు వారిని బూతులు తిడుతూ దాడి చేసేందుకు యత్నిస్తూ భయభ్రాంతులకు గురిచేసినా భయపడకుండా పోలీసులు వచ్చేదాకా ఆ వాహనాలను ఆపడం,

..మిగతా 2 లో

## శ్యామప్రసాద్.. నెహ్రూ విధానాన్ని
# వ్యతిరేకించారు

- కేంద్రమంత్రి పదవికి రాజీనామా చేశారు
- 370కి వ్యతిరేకంగా ఉద్యమం చేశారు
- మోడీ హయాంలో ఆయన లక్ష్యం నెరవేరింది
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
జవహర్ లాల్ నెహ్రూ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు దేశంలో భయంకరమైన ఆర్టికల్ 370 విధానాన్ని అవలంభించారని, దాన్ని డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ విభేదించి కేంద్రమంత్రి పదవికి రాజీనామా చేశారని, భారతీయ

..మిగతా 2 లో

# ఉప్పల్ సీఐపై వేటు!

- ప్రేమజంటను వేధించడంతో చర్యలు
- లవర్స్ ను వేధించే ముఠాతో చేతులు కలిపిన సీఐ
- ఉన్నతాధికారుల జోక్యంతో బయటపడ్డ విషయం



# మియాపూర్ లో 144 సెక్షన్

- 1000 మంది పోలీసుల మోహరింపు.. అదుపులోకి రాని పరిస్థితి
- వివాదాస్పద స్థలం చుట్టూ పోలీసుల బారికేడ్లు
- పేదలను లోపలికి రానివ్వకుండా పహారా
- గుట్టల్లో తలదాచుకున్న కొంతమంది .. డ్రోన్ కెమెరాలతో జల్లెడ

..మిగతా 3 లో

# హైదరాబాద్ లో భారీ వర్షం

- పంజాగుట్ట, కుకట్ పల్లి, బోయినపల్లి, కోఠీలో కుండపోత
- ఎక్కడికక్కడ నిలిచిపోయిన వాహనాలు.. ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :**
ఉపరితల ఆవర్తనం ప్రభావంతో హైదరాబాద్ నగరంలో పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ముఖ్యంగా దక్షిణ, పశ్చిమ హైదరాబాద్ ఏరియాలలో మోస్తరు నుంచి భారీ వర్షం కురవనుందని వాతావరణ నిపుణులు తెలిపారు. హైదరాబాద్‌లో పంజాగుట్ట, కూకట్ పల్లి, బోయిన్ పల్లి, కోఠి, అత్తాపూర్, మెహిదీపట్నం, చాదర్ ఘట్, చార్మినార్ ప్రాంతాల్లో వాన కురుస్తోంది. వర్షపు నీరు రోడ్లపై నిలిచిపోవడంతో వాహనదారులతో



..మిగతా 2 లో

# సుప్రీంకోర్టుకు అర్వింద్ కేజ్రీవాల్

- బెయిల్ పై ఢిల్లీ హైకోర్టు స్టే విధించడంతో నే..
- మార్చి 21న ఢిల్లీ సీఎం అరెస్ట్
- మధ్యంతర బెయిల్ పై కొన్ని రోజులు బయటకు..



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
లిక్కర్ స్కాం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటూ తీహార్ జైల్లో శిక్ష అనుభవిస్తున్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆదివారం సుప్రీం కోర్టు తలుపుతట్టారు. లిక్కర్ కేసులో ఆయనకు ఇటీవలే రౌస్ ఎవెన్యూ కోర్టు బెయిల్ ఇచ్చిన విషయం విదితమే. బెయిల్‌పై ఢిల్లీ హైకోర్టు స్టే ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ కేజ్రీ అత్యున్నత ధర్మాసనాన్ని ఆశ్రయించారు. కేజ్రీవాల్ తరఫున న్యాయవాదులు సోమవారం ఈ అంశంపై విచారణ కోరుతామని తెలిపారు. కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేస్తూ ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పుపై మధ్యంతర స్టే విధిస్తూ ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుధీర్ కుమార్ జైన శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ట్రయల్ కోర్టు గురువారం అరవింద్ కేజ్రీవాల్‌కు రూ.లక్ష పూచీకత్తుపై బెయిల్‌ను మంజూరు చేసింది. రౌస్ అవెన్యూ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి ఈ కేసులో సాక్ష్యాలను చూపడంలో ఈడీ విఫలమైందని అన్నారు. కేజ్రీకి మధ్యంతర బెయిల్ ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ ఈడీ.. ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. బెయిల్ ఆర్డర్‌పై స్టే విధించాలని కోరగా..

..మిగతా 2 లో



వీర వనితలూ....

# మీకు హ్యాట్సాఫ్

**మొదటిపేజీ తరువాయి**

ఈ సంఘటనను కొందరు వీడియో తీయడంతో పెద్ద ఎత్తున వైరల్ అయింది. ఈ విషయం తెలుసుకున్న బండి సంజయ్ కుమార్ వారితో ఫోన్ లో మాట్లాడి కుటుంబ సభ్యులతో కలిసి హిమాయత్ నగర్ కు రావాలని కోరారు. వారు వచ్చాక శాలువా కప్పి భేష్ అంటూ సత్కరించారు. అనంతరం వారితో కలిసి భోజనం చేస్తూ వారి కుటుంబ సభ్యుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం హరిపురం గ్రామానికి చెందిన ఇరువురు యువతులు ప్రస్తుతం మలక్ పేటలో నివసిస్తున్నారు. వారి కుటుంబసభ్యులు ప్రకృతి వ్యవసాయం చేస్తూ ఉత్తమ రైతు అవార్డులను కూడా అందుకున్నారు. ఈ సందర్భంగా మైథిలి మాట్లాడుతూ దేశంతోపాటు విశ్వమంతా బాగుండాలంటే గోజాతి సురక్షితంగా ఉండాలన్నారు. గోమాతలకు హాని చేస్తే మనకు మనం హాని చేసుకున్నట్లేనన్నారు. ఆ ఉద్దేశంతోనే తాము గోవులను కబేళాకు తరలిస్తున్న విషయం తెలుసుకుని అడ్డుకున్నట్లు చెప్పారు.

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు పరామర్శ**

హైదరాబాద్ అల్వాల్ లోని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నివాసానికి వెళ్లిన కేంద్ర మంత్రి బండి సంజయ్ వెళ్లారు. ఇటీవల సత్యం భార్య ఆత్మహత్య చేసుకోవడంతో బండి సంజయ్ వెళ్లి పరామర్శించారు. బండి సంజయ్ ను చూడగానే ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బోరున విలపించారు. దీంతో ఆయన్ను సంజయ్ ఓదార్చారు. రూపాదేవి ఆత్మహత్య అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని బండి సంజయ్ ప్రార్థించారు. ధైర్యంగా ఉండాలని, పిల్లల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

**రామోజీరావు కుటుంబసభ్యులకు పరామర్శ**

జూబ్లీహిల్స్ లోని ఈనాడు గ్రూపు సంస్థల అధినేత రామోజీ రావు నివాసానికి బండి సంజయ్ వెళ్లారు. రామోజీరావు కుమారుడు, ఈనాడు ఎండీ కిరణ్ దంపతులను ఆయన పరామర్శించారు. రామోజీరావుతో తనకున్న పరిచయాన్ని సంజయ్ గుర్తు చేసుకున్నారు. ఈనాడు, మార్గదర్శి, ఫిలింసిటీ సహా అనేక సంస్థల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్న మహనీయుడు రామోజీ రావు అంటూ కొనియాడారు. ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా రాజీపడకుండా తను నమ్మిన సిద్ధాంతం కోసం రాజీలేకుండా నిజాయితీ, నిబద్ధత, పట్టుదల, నిర్భీతితో ముందుకు సాగిన కలం యోధుడు అంటూ కితాబిచ్చారు. ఇదిలా ఉండగా ఇటీవల సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో చేరి గుండె ఆపరేషన్ చేయించుకున్న రాజన్న సిరిసిల్ల బీజేపీ అధ్యక్షుడు ప్రతాప రామక్రిష్ణను సైతం బండి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

**మెగాస్టార్ తో మాస్ లీడర్**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పద్మభూషణ్, మెగాస్టార్ చిరంజీవిని కలిశారు. జూబ్లీహిల్స్ లోని మెగాస్టార్ నివాసానికి వెళ్లగా సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఒకరినొకరు సత్కరించుకున్నారు. ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. సంజయ్ ఎంతో కష్టపడి పైకొచ్చారని, కేంద్ర మంత్రి కావడం ఆనందంగా ఉందని చిరంజీవి బండిని అభినందించారు. మీ అగ్రెసివ్ మెంటాలిటీకి తగిన పోస్ట్ లభించిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం సందర్భంగా ప్రధానమంత్రి మోడీ తమను దగ్గరకు తీసుకుని పలకరించడం మర్చిపోలేని అనుభూతిగా మిగిల్చిందని ఈ సందర్భంగా చిరంజీవి తెలిపారు. ఇదిలా ఉండగా బండి సంజయ్ స్పందిస్తూ తాను విద్యార్థి దశలో చిరు సినిమాలకు అభిమానినంటూ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి మంచి ఫలితాలను ఇచ్చిందన్నారు. ప్రజలకు మంచి పాలన అందిస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఇరువురు దేశ, రాష్ట్ర రాజకీయాలపై అరగంటకు పైగా చర్చించుకున్నారు

## డిసెంబర్ వరకు జాతీయ రహదారిపై

# ఫ్లైఓవర్ పూర్తి చేయిస్తా

- మంత్రి కోమటిరెడ్డి
- 400 కోట్లతో బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుతో 80 వేల ఎకరాలకు నీళ్లు అందిస్తాం.
- రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఒకే దఫా చేస్తాం
- చిట్యాలలో జూనియర్ కాలేజీ, 50 పడకల ఆసుపత్రి ఏర్పాటు





**చిట్యాల,విశాలభారతి:**

ప్రజాపాలనతోనే మెరుగైన అభివృద్ధి జరుగుతుందని రోడ్డు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. చిట్యాల పట్టణంలోని బస్టాండ్ సమీపంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తో కలిసి భూమి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై 17 బ్లాక్ స్పాట్ల గుర్తించామని 325 కోట్లతో పనులు ప్రారంభం చేసి డిసెంబర్ లోపు పనుల పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలంటే నాకు ప్రాణం ప్రజల కోసం ప్రాణమిస్తాను. తన జీవితం ప్రజలకే అంకితం అని అన్నారు. నల్గొండ జిల్లాకు 500 కోట్లతో ఆర్ అండ్ బి రహదారులు తెచ్చామని రానున్న నాలుగున్నర సంవత్సరాలలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో పేదల కు ఇండ్లతో పాటు, ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని అందరికీ అవసరమైన పనులు చేసి పెడతామని అన్నారు. నల్గొండ,నకిరేకల్ నియోజకవర్గాలు నాకు రెండు కళ్ళలాంటివని తెలిపారు. ఆగస్టు 15లోగా 2 లక్షల రూపాయల రుణమాఫీని పూర్తి చేస్తామని

గత ప్రభుత్వం చేసిన 26 వేల కోట్ల రుణాలకు బకాయిలు కట్టామని తెలిపారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుకు 400 కోట్లతో 80వేల ఎకరాలకు మూడు నెలల్లో నీళ్లు ఇస్తామన్నారు.నల్గొండ జిల్లాలో ఎస్ ఎల్ బి సి ఇతర ప్రాజెక్టులకు రాష్ట్ర ముఖ్యమంత్రి 2200 కోట్లు మంజూరు చేశారని, 30 వేల కోట్లతో హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్డు పనులు చేపట్టనున్నామని, హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారితో పాటు, ఇతర ఆర్ అండ్ బి రోడ్లకు 16000 కోట్లు మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరామన్నారు. నకిరేకల్ నియోజకవర్గం లోని అన్ని రోడ్లను ఆర్ అండ్ బి రోడ్లుగా మారుస్తామని, చిట్యాల లో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఏర్పాటు చేస్తాం దాతల సహకారంతో చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడక లుగా ఏర్పాటు చేస్తామని కేతేపల్లి టోల్గేట్ వద్ద ఎన్నారైల సహకారంతో ట్రామా కేర్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అనంతరం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ చిట్యాల ప్రాంత ప్రజల చిరకాల కోరిక నెరవేర్చిన మంత్రి కి ధన్యవాదాలు తెలుపుతున్నానని నల్గొండ అంటే ఎంతో ప్రేమ ఉంటదో నకిరేకల్ అంటే అంతే ప్రేమ ఉంటుందని అన్నారు. మంత్రి తెలంగాణ ఉద్యమంలో తన మంత్రి కి రాజీనామా చేసిన ఘనత ఆయనది అందుకే మంత్రిని తెలంగాణ వెంకన్నగా పిలుచుకుంటామని అన్నారు. మంత్రి పదవి చేపట్టగానే మన నియోజకవర్గంకు 100 కోట్లు నిధులు ఇచ్చారు బ్రహ్మణవెల్లంల ప్రాజెక్టు ను, పిలాయిపల్లి దర్మరెడ్డి కాలువలను అతి తొందరలో పూర్తి చేస్తున్నాం. ఈ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో రోడ్డు ఇబ్బందులు చాలా ఉన్నాయి వాటి బాగుకోరకు నిధులను కోరుతున్నామని అన్నారు.ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ప్రజలు ఇబ్బంది పడకుండా హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై ఫ్లై ఓవర్ ను చేపట్టడం జరిగిందని, గత ప్రభుత్వం లో చేయని పనులన్నీటిని ఇప్పుడు రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, నల్గొండ ఆర్డీవో రవి,చిట్యాల మున్సిపల్ చైర్మన్ చిన్న వెంకటరెడ్డి, నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు పోకల దేవదాస్, మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు చిన్న మల్లయ్య యాదవ్, మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకటేశం,మాజీ డిసిసి ప్రెసిడెంట్ సుంకరి మల్లేష్, నర్రా మోహన్ రెడ్డి, ఏద్దులపూరి కృష్ణ,ఏర్పుల పరమేష్ జాతీయ రహదారుల సంస్థ ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పాలన నిల్.. ఆర్భాటం ఫుల్

**మొదటిపేజీ తరువాయి**

ఇచ్చిన పౌర, మానవ హక్కులపై దాడులు పెరిగాయి. మైనారిటీలపై దాడులు పెరిగాయి. హిందుత్వవాదం వెలుగులోకి వచ్చి పరమత ద్వేషం పెరిగింది. ధనవంతులు మరింత ధనవంతులుగా, పేదలు మరింత పేదలుగా మారారు. కార్పొరేటు శక్తులకే ప్రభుత్వపరంగా ప్రోత్సాహం లభించింది. వారికే ప్రపంచ కుబేరుల స్థానం దక్కింది. రాజ్యాంగ సంస్థలైన ఎన్నికల కమిషన్, న్యాయవ్యవస్థ, ఆర్బీఐ, ఈడీ, సీబీఐ వంటి సంస్థలు తమ స్వేచ్ఛను, విశ్వసనీయతను కోల్పోయాయి. అవి ప్రభుత్వ జేబు సంస్థలుగా మారాయని విమర్శలు వస్తున్నాయి.

**మేధావులపై 'నాన్ బెయిలబుల్ సెక్షన్లు'**

మోదీ పాలనను ప్రశ్నించినవారిని అక్రమ కేసుల్లో ఇరికించారు. జర్నలిస్టులు, కవులు, రచయితలు, కళాకారులు, మేధావులపై 'నాన్ బెయిలబుల్ సెక్షన్లు' విధించారు. వారిని నెలల తరబడి జైళ్లల్లో నిర్బంధించారు. ప్రభుత్వ పనితీరును విమర్శించిన పేదల ఇండ్లను బుల్డోజర్లతో నేలమట్టం చేశారు. ఇతర మతస్థులపై భౌతికదాడులు పెరిగాయి. రాజ్యాంగ హామీని ఉల్లంఘించి కశ్మీర్ విభజన, పౌరసత్వ చట్ట సవరణ, కార్మిక చట్టాల సవరణ, రైతు వ్యతిరేక చీకటి చట్టాలతో పాటు, నిన్నమొన్నటి రాజదండం వరకు అన్నీ ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలే. 'గోరక్షణ', 'ఘర్ వాపసీ' 'లవ్ జిహాద్' అంటూ మైనారిటీ, దళిత, ఆదివాసీ, మహిళలను వేధించారు.



**గణనీయంగా క్షీణించిన ఎగుమతులు**

వ్యవసాయ, పారిశ్రామిక, ఉద్యోగ, ఉపాధి రంగాలు గతం కంటే గణనీయంగా క్షీణించాయి. ఎగుమతులు పడిపోయి, దిగుమతులు మరింత పెరిగాయి. ప్రజల మధ్య ఆర్థిక అంతరాలు మరింత పెరిగాయి. ప్రజా సంక్షేమం అడుగంటింది. కాంగ్రెస్ హయాంలో స్విట్జర్లాండ్, సింగపూర్ మొదలైన విదేశీ బ్యాంకుల్లో అవినీతిపరులు లక్షల కోట్లు దాచుకున్నారని మోదీ విస్తృతంగా ప్రచారం చేశారు. తమకు అధికారం ఇస్తే దాన్ని వంద రోజుల్లో వెనక్కి తెచ్చి ఒక్కొక్కరి ఖాతాలో రూ.15 లక్షలు జమ చేస్తామని వాగ్దానం చేశారు. కానీ, ఈ వాగ్దానం నేటికీ నెరవేరలేదు. కనీసం వారి పేర్లను కూడా అధికారికంగా, బహిర్గతం చేయలేదు. గతంలో కంటే విదేశీ బ్యాంకుల్లో హవాలా మార్గంలో అవినీతి సొమ్ము మరింత చేరిందని నివేదికలు చెప్తున్నాయి.

**భారీగా బ్యాంకు రుణాలు ఎగవేత**

మణిపూర్ అగ్నిగుండమైన బాధితులను పరామర్శించటానికి మాత్రం మన ప్రధానికి సమయం దొరకటం లేదు. ప్రధాని దేశ సమైక్య భావనకు తూట్లు పొడిచాడు. విదేశీ పర్యటనలో గొప్పలుచెప్పుకునేమోదీ.. 'మేక్ ఇన్ ఇండియా', డిజిటల్ ఇండియా, స్మార్ట్ సిటీస్, స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా, స్పెషల్ బీమా మొదలైన పెద్దపెద్ద మాటలు చెప్పారు. బూటకపు నినాదాలు చేశారు. ఆర్థిక నేరగాళ్లను అక్కున చేర్చుకున్నారు. వారిపై చర్యలు శూన్యం. బ్యాంకు రుణాల ఎగవేతదారుల, అసలు, వడ్డీ కలిపి లక్షల కోట్లను మాఫీ చేశారు. పైగా వారికే కొత్త అప్పులు ఇవ్వాలని ఆర్బీఐపై ఒత్తిడి పెంచారు. పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ అమలు, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల పెంపు, నిత్యావసర వస్తువుల ధరల పెంపు, నీట్, యూజీసీ నెట్ రక్షణ పత్రాలు లీకేజీ, వరుస రైలు ప్రమాదాలు, రాజకీయ స్వ ప్రయోజనాల కోసం రాజ్యాంగ స్ఫూర్తిని మంతగలుపుతూ దేశాన్ని అధోగతి పట్టించారు.

**కార్పొరేట్ సంస్థలకు దాసోహం**

ఏటా రెండు కోట్ల మందికి ఉపాధి కల్పిస్తామని మోదీ హామీ ఇచ్చారు. ఆ లెక్కన ఇప్పటికే 18 కోట్ల ఉద్యోగాలు రావాలి. కానీ వీటిలో ఏ ఒకటీ నెరవేరలేదన్నది వాస్తవం. కొత్త ఉద్యోగాలు రాకపోగా, ప్రభుత్వరంగసంస్థలను ఇష్టారీతిన కార్పొరేట్ సంస్థలకు అమ్ముతుండటంతో ఉన్న ఉద్యోగాలకే ఎసరొచ్చింది. ప్రతి ఒక్కరికీ ఉండటానికి ఇల్లు కట్టిస్తామని వాగ్దానం చేశారు. కానీ నేటికీ ప్రతి ఇద్దరిలో ఒకరికి సొంత గూడు లేదు. స్వదేశీ పరిశ్రమలకు ప్రోత్సాహం ఇచ్చి విస్తరింపజేస్తామన్నారు. కానీ రోజుకు 270 చొప్పున, ఇప్పటివరకు 8 లక్షల కంపెనీలు మూతపడ్డాయి.

## శ్యామప్రసాద్.. నెహ్రూ విధానాన్ని

# వ్యతిరేకించారు



**మొదటిపేజీ తరువాయి**

జనసంఘ్ పేరుతో రాజకీయ పార్టీ పెట్టి ఆర్టికల్ 370కి వ్యతిరేకంగా ఉద్యమం చేపట్టిన వ్యక్తి అని కొనియాడారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా ఆదివారం ఆయన చిత్రపటానికి కిషన్ రెడడ్ఇ నివాళులర్పించారు. అనంతరం కార్యాలయంలో మొక్క నాటారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు, రెండు జాతీయ చిహ్నాలు ఉండకూడదనే నినాదంతో ఆర్టికల్ 370 రద్దు కోసం ముఖర్జీ పోరాటం చేశారన్నారు. అప్పుడు దేశానికి జవహర్ లాల్ నెహ్రూ ప్రధానిగా ఉంటే జమ్మూ కశ్మీర్ కి షేక్ అబ్దుల్లా ప్రధానిగా ఉండేవారన్నారు. నాడు దేశంలో మూడు రంగులు జెండా ఉంటే జమ్మూ కశ్మీర్ కి ప్రత్యేక జెండా ఉండేదన్నారు. దేశంలో అంబేద్కర్ గారి రాజ్యాంగం ఉంటే జమ్మూ కశ్మీర్ లో జిన్నా రాజ్యాంగం ఉండేదని, దానికి వ్యతిరేకంగా శ్యామ ప్రసాద్ ముఖర్జీ జన్ సంఘ్ అధ్యక్షుడిగా పోరాటం చేసి, అరెస్టయి జైలులోనే మరణం పొందారన్నారు. దేశ సమగ్రత, సమైకృత కోసమే బీజేపీ పనిచేస్తుందని కిషన్ రెడ్డి తెలిపారు. 75 సంవత్సరాల తర్వాత దేశంలో ప్రధాని మోడీ నాయకత్వంలో శ్యామ ప్రసాద్ ముఖర్జీ లక్ష్యం నెరవేరిందన్నారు. జమ్మూ కశ్మీర్ లో ఆర్టికల్ 370 రద్దు చేసి అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలుచేస్తున్నట్లు చెప్పారు. ఇదిలాఉండగా రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, బీజేపీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారి స్టేట్ ఆఫీస్ లో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యాలయంలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో బీజేపీ తమిళనాడు రాష్ట్ర సహ ఇన్ చార్జీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విజయ రామారావు, ఎండల లక్ష్మీనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి ఆకుల విజయ ఉన్నారు.





# ఉప్పల్ సీఐపై వేటు!

- ప్రేమజంటను వేధించడంతో చర్యలు
- లవర్స్ ను వేధించే ముఠాతో చేతులు కలిపిన సీఐ
- ఉన్నతాధికారుల జోక్యంతో బయటపడ్డ విషయం

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై తెలంగాణ పోలీసు శాఖ చర్యలు చేపడుతోంది. పోలీస్ శాఖ ఎన్ని కఠిన చర్యలు చేపడుతున్నప్పటికీ కిందిస్థాయి అధికారుల్లో మాత్రం మార్పు రావడం లేదు. తప్పు చేసిన అధికారులను ఎన్నిసార్లు హెచ్చరించినా తమ ఇష్టారీతిగా వ్యవహరిస్తుండడంతో వారి పై బదిలీ వేటు వేసి సీపీ ఆఫీసుకు అటాచ్ చేస్తున్నారు. తాజాగా ఉప్పల్ సీఐపై తెలంగాణ పోలీస్ ఉన్నతాధికారులు బదిలీ వేటు వేశారు.

**ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులు**

ఉప్పల్ భగాయత్‌లో ప్రేమజంటను వేధించిన కేసులో నిందితుల పైన పెట్టి కేసు నమోదు చేసి వారి నుంచి డబ్బులు డిమాండ్ చేశారని ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఉప్పల్ ఎస్ఐ శంకర్ ను డీసీపీ ఆఫీసుకు అటాచ్ చేశారు. ఎస్ఐతో పాటు ఈ కేసులో విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డిపై కూడా బదిలీ వేటు వేసి సీపీ ఆఫీసుకు అటాచ్ చేశారు. అలాగే నాగోల్ ఇన్‌స్పె క్టర్ పరుశురాంపై కూడా బదిలీ వేటు పడింది. ఎస్ఐ మధు, ఐఎస్ఐ అంజయ్యనూ సస్పెండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయకుండా బాధితుడిని బెదిరించారని వారిపై ఆరోపణలు రావడంతో ఇన్‌స్పెక్టర్ పై బదిలీ చేసినట్లు ఎల్బీ నగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

**ఇదీ సంగతి**

ఉప్పల్ భగాయత్లో పోకిరీల ఆగడాలు రోజురోజుకు శృతి మించిపోతున్నాయి. హెచ్ఎండీఏ లేఅవుట్ లోకి వచ్చే జంటలను పోకిరీలు బెదిరిస్తున్నారు. వారిని బ్లాక్ మెయిల్ చేసి బెదిరించి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారు. తమను బెదిరించి రూ.3లక్షలు వసూలు చేశారని ఓ ప్రేమ జంట పోలీసులకు ఫిర్యాదు చేసింది. వారికి న్యాయం చేయాల్సిన ఎస్ఐ శంకర్ పోకిరీలకు మద్దతుగా నిలిచారు. పోకిరీలతో చేతులు కలిపిన ఎస్ఐ, కంప్రమైజ్ కావాలని ఫిర్యాదుదారులకే సూచించాడు. దీంతో బాధితులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడంతో విచారణ జరిపి.. ఈ నెల 19న ఐదుగురు నిందితులు అమర్, మారుతీ, ఉదయ్, రామ్ చరణ్లను అరెస్ట్ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరించిన ఎస్ఐ శంకర్‌ను ఇప్పటికే డీసీపీ ఆఫీస్‌కు అటాచ్ చేశారు. ఇక తాజాగా ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డిని సీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ రాచకొండ సీపీ తరుణ్ జోషి ఉత్తర్వులు జారీ చేశారు.

# సుప్రీంకోర్టుకు అర్వింద్ కేజ్రీవాల్

**మొదటిపేజీ తరువాయి**

తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు బెయిల్‌పై మధ్యంతర స్టే ఉంటుందని హైకోర్టు తీర్పు వెలువరించింది. స్టేకి వ్యతిరేకంగా కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఢిల్లీ ప్రభుత్వం 2021లో తీసుకొచ్చిన కొత్త మద్యం పాలసీ వివాదాలకు కేరాఫ్‌గా మారింది. ఈ పాలసీతో చాలా మంది ప్రముఖులు అవకతవకలకు పాల్పడ్డారని ఈడీ ఆరోపించింది. ఈ కేసులో చాలా మంది ప్రజాప్రతినిధులపై దాడులు నిర్వహించింది. ఇప్పటికే ఇదే కేసులో ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోదియా, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తదితర కీలక నేతలు జైలు శిక్ష అనుభవిస్తున్నారు. మార్చి 21న అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్టు చేసింది. లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేసింది. ఆ తర్వాత జూన్ 2న తిరిగి కోర్టులో లొంగిపోయారు. తాజాగా మరోసారి బెయిల్‌పై స్టే రావడంతో కేజ్రీవాల్ సుప్రీంను ఆశ్రయించారు.



# హైదరాబాద్ లో భారీ వర్షం

**మొదటిపేజీ తరువాయి**

పాటు వాకర్స్ ఇబ్బంది పడుతున్నారు. వర్షపు నీరు రోడ్లపై నిలిచిపోవడంతో ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతోంది. ఇంట్లో ఉండే వారు అవసరమైతే తప్పా, రోడ్ల మీదకు రాకపోవడం మంచిదని జీహెచ్ఎంసీ అధికారులు సూచించారు. మరోవైపు బయటకు వెళ్లిన వారు ఇళ్లకు తిరుగు ప్రయాణం అయిన సమయంలో వర్షం పడటంతో ఇబ్బంది పడుతున్నారు. మ్యాన్ హోల్స్, నాలాలు లాంటివి చూసుకుని నడవాలని, వాహనాలు నడపాలని జాగ్రత్తలు చెబుతున్నారు. వర్షాకాలం మొదలుకావడంతో సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల అధికారులతో సమావేశమై ఎక్కువ వరద నీరు చేరే ప్రాంతాలని గుర్తించి, అందుకు పరిష్కారం చూడాలని ఆదేశించారు.

# ఢిల్లీకి రేవంత్



**మొదటిపేజీ తరువాయి**

చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది. కొంతమంది పదవులు మార్చే అవకాశం ఉందని తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికలు ముగిసి పాలనపై పూర్తి స్థాయిలో దృష్టి సారించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి త్వరలోనే మంత్రివర్గాన్ని విస్తరించనున్నట్లు తెలిసింది. దీనిపై ఏఐసీసీ ముఖ్య నాయకులతో ఇప్పటికే చర్చించినట్లు సమాచారం. ఈ నెలాఖరుకు లేదంటే జులై మొదటి వారంలో విస్తరణ ఉండొచ్చని తెలుస్తోంది. ప్రస్తుతం ముఖ్యమంత్రి కాకుండా మరో 11 మంది మంత్రివర్గంలో ఉన్నారు. సీనియర్ నాయకులు, ముఖ్యులు, శాసనసభ ఎన్నికలకు ముందు పార్టీలో చేరిన వారికిచ్చిన హామీలను పరిగణనలోకి తీసుకోవడంతో కొన్ని జిల్లాలకు ఎక్కువ ప్రాతినిధ్యం దక్కగా, కొన్ని జిల్లాలకు అసలు చోటే లభించలేదు. మరోవైపు బీఆర్ఎస్ నుంచి ఇప్పటికే కొందరు ఎమ్మెల్యేలు వచ్చి చేరగా, మరికొందరు చేరే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. మొత్తంగా మరో ఆరుగురిని కొత్తగా మంత్రివర్గంలోకి చేర్చుకోవచ్చు. ప్రస్తుతం నలుగురికి అవకాశం ఉండొచ్చని విశ్వసనీయవర్గాల సమాచారం.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
సోమవారం, 24.06.2024
హైదరాబాద్


# త్వరలో రూ.2 లక్షల రైతు రుణమాఫీ..!

- రైతు రుణమాఫీపై మంత్రివర్గ నిర్ణయం చరిత్రాత్మకం....!
- సీఎం రేవంత్ రెడ్డికీ ప్రత్యేక ధన్యవాదాలు
- కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాథోడ్ వినోద్ కుమార్



**విశాలభారతి, జహీరాబాద్:** డిసెంబర్ 12 2018 నాటి నుంచి డిసెంబర్ 09 2023 వరకు తెలంగాణ రాష్ట్రంలోని వ్యవసాయ రైతులు తీసుకున్న రుణాలను 15 ఆగస్టు లోపే రూ.2 లక్షల రూపాయల వరకు మాఫీ చేస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి,సారథ్యంలో మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకం అని కోహిర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాథోడ్ వినోద్ కుమార్ హర్షం వ్యక్తం చేస్తూ..రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతుల తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా రాథోడ్ వినోద్ కుమార్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన విదంగానే రైతు రుణాలకు ఏకకాలంలో రూ .2లక్షల రుణాలను అధికారంలో వచ్చిన కొద్దీ రోజుల్లోనే మాఫీ చేస్తామని చెప్పిన విదంగా మొన్నటి మంత్రివర్గ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకుని రైతులపై చిత్తశుద్ధి కలిగి ఉన్న పార్టీ ప్రభుత్వం ఏదైనా ఉన్నదంటే అది కాంగ్రెస్ పార్టీయే అని నిరూపించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మియాపూర్ లో 144 సెక్షన్



- 1000 మంది పోలీసుల మోహరింపు
- అదుపులోకి రాని పరిస్థితి
- వివాదాస్పద స్థలం చుట్టూ పోలీసుల బారికేడ్లు
- పేదలను లోపలికి రానివ్వకుండా పహారా
- గుట్టల్లో తలదాచుకున్న కొంతమంది
- వారిని బయటకు పంపుతున్న పోలీసులు
- డ్రోన్ కెమెరాలతో జల్లెడ



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** హైదరాబాద్ లోని మియాపూర్, చందానగర్‌లో సైబరాబాద్ పోలీసులు 144 సెక్షన్ విధించారు. ఏకంగా వెయ్యి మంది పోలీసులను మోహరించి భారీ భద్రత ఏర్పాటు చేశారు. మియాపూర్ లోని సర్వే నెంబర్ 100, 101 వద్ద భారీ భద్రత ఏర్పాటు చేశారు. ఇక్కడ ఉన్న వందల ఎకరాల స్థలాన్ని కొంత మంది ఆక్రమణకు యత్నిస్తున్నారు. దీంతో పోలీసులు భూమి చుట్టూ ఉన్న రోడ్ల వద్ద బారికెడ్లు ఏర్పాటు చేసి లోపలికి ఎవరిని రానీయడం లేదు. సదరు భూమి 450 ఎకరాలు ఉంటుందని.. ఈ ప్రభుత్వ భూమి హెచ్ఎండిఏ ఆధీనంలో ఉందని ఎస్టేట్ ఆఫీసర్ చెబుతున్నారు. కావాలని కొంతమంది వదంతులు సృష్టించి గుడిసెలు వేసుకోవచ్చని వాట్సప్ లలో పెట్టడంతో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఇక్కడికి వచ్చి ఆక్రమించడానికి ఒక వర్గానికి చెందిన ప్రజలు ప్రయత్నిస్తున్నారు. ఈ ల్యాండ్ మొత్తం గుట్టలతో అడవి లాగ ఉండడంతో ఇంకా కొంతమంది చెట్ల కింద బండరాయిలు కింద తల దాచుకున్నారు. అలాంటి వారిని గుర్తించి పోలీసులు బయటకు పంపించారు. డ్రోన్ కెమెరాలు సహాయంతో రెండు సర్వే నెంబర్లలో ఉన్న భూమిలో పోలీసులు జల్లెడ పడుతున్నారు. ఇప్పటికే భూ ఆక్రమణ కేస్ లో 20మంది పై కేసులు నమోదు చేశారు. సంఘటనా స్థలానికి సీపీ అవినాష్ మొహంతి చేరుకుని పర్యవేక్షించారు. ఈనెల 29 వరకూ ఈ ప్రదేశంలో 144 సెక్షన్ ఉంటుందని సీపీ స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని సీపీ హెచ్చరించారు. 'ఘర్షణలను నివారించడానికి, ప్రభుత్వ అధికారుల చట్టపరమైన విధులను నిర్వర్తించే ఏ వ్యక్తిని అడ్డుకోవడానికి, నాకు ఉన్న అధికారాలను ఉపయోగించి, నేను, అవినాష్ మోహంతి, ఐపీఎస్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్, క్రిమినల్ ప్రొసిజర్ కోడ్ సెక్షన్ 144 కింద ఈ కింది ఉత్తర్వులు జారీ చేస్తున్నాను. చెప్పబడిన ప్రాంతాలలో ఐదుగురు (05) లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడడాన్ని నిషేధించండి. ఆ ప్రాంతంలో సాధారణంగా నివసించని లేదా ఆ ప్రాంతంలో సాధారణంగా పని లేని వ్యక్తులను ఆ ప్రాంతాల సరిహద్దులలో ప్రవేశించకుండా నిషేధించండి. ఈ ఉత్తర్వులు 23.06.2024 ఉదయం 06:00 గంటల నుండి 29.06.2024 రాత్రి 11:00 గంటల వరకు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మియాపూర్ మరియు చందానగర్ పోలీస్ స్టేషన్లలో అమల్లో ఉంటాయి'' అని సైబరాబాద్ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు.



# గాంధీనగర్ లో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

**భీమదేవరపల్లి విశాల భారతి** మండలంలోని ఉమ్మడి మాణిక్య పూర్ గాంధీ నగర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆదివారం రాష్ట్ర రోడ్డు రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి, దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అంబేద్కర్ అందరివాడని ఆయన ఆలోచన విధానం నేటి తరానికి ఆదర్శప్రాయం అన్నారు. ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గం నుండి ప్రభుత్వ మెడికల్ కాలేజీ సీట్లో సాగిస్తారో వాళ్ళు ప్రభుత్వానికి చెల్లించే డబ్బులు తానే చెల్లిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 25 వేల స్కూళ్ళకి 1100 కోట్లతో తాగునీరు, విద్యుత్, బాత్రూం సౌకర్యాలు అభివృద్ధి పనులు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మారేపల్లి సుధీర్ కుమార్, ఎంపీపీ జక్కుల అనిత, జడ్పిటిసి వంగ రవీందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.




# జూనియర్ కాలేజీల్లో పోటీ పరీక్ష మ్యాగజైన్లు అందించాలి

- గ్రంథ పాలకుల పోస్టులు భర్తీ చేయాలి
- టీజీజేఎల్ఏ నాయకుల డిమాండ్
- గ్రంథాలయ సంస్థ రాష్ట్ర చైర్మన్ కు వినతి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దినపత్రికలు, పోటీ పరీక్ష మ్యాగజైన్లు పంపిణీ చేయాలని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్(టీజీజేఎల్ఏ)475 నాయకులు రాష్ట్ర గ్రంథాలయ సంస్థ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ రియాజ్ ను కోరారు. ఈమేరకు డాక్టర్ రియాజ్ ను ఆదివారం టీజీజేఎల్ఏ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ వసుకుల శ్రీనివాస్, డాక్టర్ కొప్పిశెట్టి సురేశ్ కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే పేద, దళిత విద్యార్థులకు పోటీ పరీక్షలకు సంబంధించిన నాలెడ్జ్ పెంపొందించాలంటే సహకరించాలని కోరారు. అంతేకాకుండా డిగ్రీ, జూనియర్ కళాశాలలో అధ్యాపకులు ఎదుర్కొన్న సమస్యలను రియాజ్ దృష్టికి తీసుకువెళ్లినట్లు వారు చెప్పారు. అలాగే గ్రంథ పాలకుల పోస్టులను కూడా భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. రియాజ్ ను కలిసిన వారిలో సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు రమణారెడ్డి, నాయకులు డాక్టర్ పడాల జగన్నాథం, భాస్కర్, బాలకృష్ణ, రాష్ట్ర మహిళా నాయకురాలు సంగీత, రజిత, లావణ్య, రాజేశ్వర్ ఉన్నారు.




# నవాబుపేటలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- నాడు చదువు చెప్పిన గురువులకు ఆత్మీయ సత్కారం

**చిగురుమామిడి, విశాల భారతి:** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 200304 బ్యాచ్ 10వ తరగతికి చెందిన దాదాపు 50మంది పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై ఆదివారం కలిశారు. చిన్ననాటి స్నేహితులతో కలిసి చదువుకున్న అదే ప్రభుత్వ పాఠశాలలో కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. గత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని రోజంతా సంతోషంగా ఆడుతు పాడుతు గడిపారు. నాడు చదువు చెప్పిన గురువులను పిలిపించుకొని శాలువాలు కప్పి మెమొంటోలు అందజేసి గురువుల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సత్యం కుటుంబ సభ్యులకు పరామర్శ



**భీమదేవరపల్లి విశాల భారతి** కరీంనగర్ జిల్లా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూపాదేవి(40) ఆత్మహత్య చేసుకోవడంతో హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి ఎమ్మెల్యే సత్యంను ఆదివారం ఆయన నివాసంలో పరామర్శించారు. రూపాదేవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ధైర్యంగా ఉండాలని కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు.




# కార్మికుల ఐక్యత కోసమే ఐఎన్‌టియుసి ఫెడరేషన్ కార్మిక పోరాట బాట

**వనపర్తి విశాల భారతి:** ఐఎన్ టియుసి ఫెడరేషన్ ఆధ్వర్యంలో కార్మిక బాట కార్యక్రమంలో భాగంగా కార్మికుల సమస్యలపై పోరాటం చేస్తామని రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మురహరి బుద్ధారం అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందిహిల్స్‌లో సంఘం జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి అధ్యక్షతన వనపర్తి జిల్లా వివిధ రంగాల కార్మిక సంఘాల అధ్యక్షులతో, నాయకులతో జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మురహరి మాట్లాడుతూ.. కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యంగా వనపర్తి జిల్లా లో అతిపెద్ద సమస్య ఆటోనగర్ సమస్య పెద్ద ఎత్తున ఉందని అదేవిధంగా హైదరాబాద్ స్థాయి కంటే ఎక్కువ మొత్తంలో కిరాయిలు వ్యాపార సముదాయముల అడ్వాన్స్ లు ఉన్నాయని కావున మెకానిక్ కార్మికుల కోసం గతంలో ఇచ్చిన ఆటోనగర్ స్థలాన్ని మరోసారి మాకు అందజేసేలా ప్రయత్నం చేయాలని మెకానికల్ రంగ కార్మికులు కోరారు. అందువల్ల సమస్య పరిష్కారానికి సమిష్టిగా పోరాటం చేసిన వారిగా అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు సాయిబాబా, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శరణ్య రెడ్డి , రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి నర్మద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**షాబాద్ విశాలా భారతి** షాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 19041985 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు షాబాద్ మండల కేంద్రంలోని ఆన్మోల్ గార్డెన్లో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పూర్వపు విద్యార్థులు పాఠశాలలో చదువుకున్న రోజులను నెమరువేసుకున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాత జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా పూర్వపు విద్యార్థులు తమ విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. చిన్ననాటి మిత్రులు ఒకేచోట చేరి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. పాఠశాల పూర్వ విద్యార్థులు 20 ఏళ్ల తర్వాత కలుసుకొంటే ఆ ఆనందానికి అవధులే లేకుండా పోయాయి. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు దర్పపల్లి రవీందర్గాక్, గడ్డం చంద్రయ్య, గౌరిశంకర్ రవీందర్ గౌడ్, తదితరులున్నారు.

# మెగా జాబ్ మేళాను విజయవంతం చేయాలి

- గుంటి ఎల్లయ్య



**చిగురుమామిడి, విశాల భారతి:** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈనెల 24న సోమవారం తిరుమల గార్డెన్ లో నిర్వహించే మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు గుంటి ఎల్లయ్య కోరారు. నవాబుపేటలో ఎల్లయ్య మాట్లాడుతూ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంత్రి పొన్నం ప్రభాకర్ దాదాపు 60రకాల కంపెనీలతో మాట్లాడి 5వేల ఉద్యోగాల నియామకానికి సంబంధించి మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని చెప్పారు. 24న సోమవారం 10గంటల వరకు తిరుమల గార్డెన్ లో నిర్వహించే జాబ్ మేళా కార్యక్రమానికి తగు సర్టిఫికెట్లతో హాజరు కావాలని చెప్పారు.



# బాల్యమిత్రుడి కుటుంబానికి రూ.20వేల ఆర్థిక సహాయం

**సైదాపూర్, విశాల భారతి:** మండలంలోని బొమ్మకల్ గ్రామ 199293వ పదవ తరగతి బ్యాచ్ ఆధ్వర్యంలో చిన్ననాటి మిత్రుడు రుద్రారపు రమేష్ కుటుంబ సభ్యులకు రూ.20వేలు ఆర్థిక సహాయంగా ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మన అసోసియేషన్ అధ్యక్షుడు బొద్దుల శంకర్, పున్నఅశోక్, వరియేగుల అనంతస్వామి, తదితరులు పాల్గొన్నారు.




# కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ నిరంతర పోరాటం

**షాబాద్ విశాలా భారతి** కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు చేస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, ఏఐటీయూసీ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం షాబాద్ మండల పరిధిలోని హైతాబాద్ పారిశ్రామికవాడలో ఏర్పాటు చేసిన ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. షాబాద్ మండలంలో బాబా విస్తృతమైన పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయని చెప్పారు. అందులో వేలాదిగా కార్మికులు ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాల నుండి వస్తున్నారని వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఆ కార్మికులకు అండగా ఉంటామన్నారు. కార్మిక చట్టాలను అమలు చేయకపోతే యాజమాన్యాలకు వ్యతిరుకంగా పోరాబాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అంతర్ రాష్ట్రాల నుండి వస్తున్న కార్మికులకు చట్టబద్ధంగా 30 శాతం జీతాలు ఎక్కువ ఇవ్వాల్సి ఉన్న ఏ ఒక్క యాజమాన్యాలకు వ్యతిరేకంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె.రామస్వామి, చల్లాకార్యదర్శి వద్ద సత్యనారాయణ, షాబాద్ సీపీఐ మండల కార్యదర్శి నర్వతి జంగయ్య, నాయకులు తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ



**వనపర్తి, విశాల భారతి:** ఏకకాలంలో రైతు పంట రుణమాఫీ 2 లక్షల రూపాయలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసి రెండు లక్షల రుణ మాఫీ చేయాలని ఆదేశాలను జారీ చేసినందున వనపర్తి జిల్లా రైతుల పక్షాన రేవంత్ రెడ్డికి, వనపర్తి ఎమ్మెల్యే మేఘ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భముగా మండ్ల దేవన్న నాయుడు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ అని, రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని.. ఆగస్టు 15 గా రైతు రుణమాఫీ చేస్తానని సంచలన ప్రకటన రాజకీయపక్షాలు అసాధ్యం అనుకున్న దాన్ని, సాధించి నిర్ణయం తీసుకున్నారన్నారు. పదేళ్లలో కెసిఆర్ చేయలేనిది రేవంత్ చేస్తున్నారు అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు చెబుతూ రాష్ట్రవ్యాప్తంగా రైతులు పాలభిషేకాలు చేస్తున్నారు.




# కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి

- మేనిఫెస్టోలోని హామీలు నెరవేరుస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదే..

**వనపర్తి విశాల భారతి:** కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో రైతుల కోసం ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నదని, ఏకకాలంలోనే రెండు లక్షల రుణమాఫీ ఇస్తానని క్యాబినెట్ లో ఆమోదించడం హర్షనీయమని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు ఆధ్వర్యంలో రైతులు తీసుకున్న రుణాలకు రెండు లక్షల రుణమాఫీ క్యాబినెట్ లో ఏకగ్రీవంగా బిల్లు ఆమోదించిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గానికి ధన్యవాదాలు తెలుపుతూ జిల్లా కేంద్రంలోని రాజు జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ రైతుల పార్టీ అని, వ్యవసాయ కుటుంబంలో పుట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు రైతుల మేలు కోసం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
సోమవారం,
24.06.2024
హైదరాబాద్




# కాంగ్రెస్ తోనే తన జీవితం

- ప్రజాసేవ కోసం ఉపాధ్యాయ వృత్తినే త్యాగం
- డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కే స్ఫూర్తి అంటున్న బోడ రమేష్
- ఈ దళిత యువ నాయకున్ని అధిష్టానం గుర్తిస్తుందా?


**పినపాక, విశాలభారతి:** నియోజకవర్గంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ నాయకులకు భజనలు చేస్తూ కాసుల కోసం మంచాలు వేసి కాంట్రాక్టులు దక్కించుకుని ఎదిగిన వారే ఎక్కువగా ఉన్నారు. కానీ వీటన్నిటికీ భిన్నంగా న్యాయం వైపు అడుగులు వేస్తూ ప్రజల సమస్యలను తమ సమస్యలుగా నిత్యం ప్రజల వెంటే ఉంటూ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపుని సంపాదించుకున్నాడు. తన జీవితాన్నే కాంగ్రెస్ పార్టీకి అంకితం చేసి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఆసక్తి, ఇష్టం పెరిగి కాంగ్రెస్ పార్టీ వైపే అడుగులు వేశాడు ఒక యువకుడు అతనే పినపాక మండలం దుగినేపల్లి గ్రామానికి చెందిన బోడా రమేష్. తను వృత్తిపరంగా మండలంలో ఒక ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పని చేస్తూ మరోపక్కన నిత్యం ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ అన్నివేళలా కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తూ ప్రజల అభిమానాలను చూరగొంటున్నాడు. రమేష్ 20 ఏళ్ల వయస్సు నుంచే భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే పొదేం వీరయ్య ప్రధాన అనుచరుడిగా ఆయన అడుగుజాడల్లో ఉంటూ ప్రజాసేవలో ఉంటూ ప్రజా సమస్యలపై మరింత పట్టు సాధించాడు. పినపాక మండలంలో నికార్సైన కాంగ్రెస్ యువ నాయకుడిగా అన్ని సామాజిక వర్గాలను తన వ్యూహాలతో కాంగ్రెస్ పార్టీకి మరింత దగ్గర చేశాడు. బోడ రమేష్ పలు ప్రజా సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ జెండాని వదలలేదు. కాంగ్రెస్ పార్టీ కోసం తన ఉపాధ్యాయ వృత్తిని సైతం త్యాగం చేసి నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి అభిమానాన్ని చూరగొన్నాడు.

# అడ్డంగా నిలువు దోపిడి..!

- బయట మార్కెట్లో కొన్న పుస్తకాలకు నో ఫర్మిషన్
- ప్రభుత్వ పాఠ్యాంశాలను మాత్రమే బోధించాలన్న నిబంధనలకు తూట్లు
- పిడిఎస్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్



**మహబూబాబాద్ విశాలభారతి:** పుస్తకాల నుంచి సాక్సుల వరకు విద్యార్థులకు ఏది అవసరమైనా మా దగ్గరే కొనాలి..! లేకుంటే అనుమతించేది లేదు. అంటూ ప్రయివేటు, కార్పొరేట్ విద్యా సంస్థలు హుకుం జారీ చేస్తున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ముక్కుపిండి అడ్డంగా దోచుకుంటున్నాయి. ప్రతీది వారి వద్దే కొనాలని షరతులు విధిస్తున్నారు. విద్యాశాఖ అధికారులకు తెలిసినప్పటికీ కనీస చర్యలు తీసుకోవడం లేదు. తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. కనీసం పాఠశాలలను పరిశీలించిన దాఖలాలు కూడా లేవు. పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలకు గంపగుత్తగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులు తల్లి దండ్రుల నుంచి వేలకు వేలు వసూలు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రైయివేటు, కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యం సిండికేటై దోపిడికి తెగబడుతున్నాయి. పుస్తకాల నుంచి సాక్సుల వరకు విద్యార్థులకు ఏది అవసరమైన మా దగ్గరే కొనాలి. అంటూ హుక్కుం జారీ చేస్తున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులను బహిరంగంగానే పీల్చి పిప్పి చేస్తున్నాయి. వారు చెప్పిందే ధర. బయట మార్కెట్ లో కొన్న పుస్తకాలకు నో పర్మిషన్ లేకుంటే క్లాస్ లో నుమతించేది లేదని తెగేసి చెప్తున్నాయి. ఇంత జరుగుతున్నా జిల్లా విద్యాశాఖ అధికారులు కళ్లకు కనిపించడం లేదు. తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రైయివేటు, కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యం సిండికేటై పాఠశాలలో స్టేషనరీ అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ యంత్రాంగం ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలపై పర్యవేక్షణ చేసి నిబంధనలు పాటించని పాఠశాలపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని పిడిఎస్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు.




# విద్యాశాఖ మంత్రి జాడ ఎక్కడ..?

- ప్రభుత్వంలో విద్యపై పూర్తి నిర్లక్ష్యం
- బారి అశోక్ కుమార్ తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు



**సికింద్రాబాద్, విశాలభారతి:** కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో గత ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగ విద్యావ్యవస్తను పూర్తిగ నిర్వీర్యం చేసిందని కాంగ్రెస్ ప్రతిపక్షలో తీవ్రంగ విమర్షించింది. నేడు విద్యార్థి నిరుద్యోగులు కోరుకోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెచ్చుకుంటె ఆరునెలలు గడిచిన విద్యాశాఖకు మంత్రిని కెటాయించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శమని తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు భారీ.అశోక్ కుమార్ అన్నారు. పదేళ్ళుగ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాల విద్య పూర్తిగ ద్వంసం అయింది ,ఆరువేలకు పైగ పాఠశాలలు మూతపడినయ్ అని స్వయంగా నేడు రాష్ట ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి ప్రతిపక్షంగ విమర్శించినప్పటికి అధికారంలోకి వచ్చినాక వాటిపై ఏనాడు ద్రుష్టి పెట్టలేదన్నారు. బిఆర్ఎస్ అడ్డగోలుగా ప్రైవేటు యూనివర్సిటీలను అనుమతించి ప్రభుత్వ యూనివర్సీటీలను గాలికోదిలేసిందని విమర్షించిన కాంగ్రెస్,అధికారంలోకి వచ్చి ఆరునెలలు గడిసిన చక్కదిద్దె ప్రయత్నం చెయ్యకపోగ శాఖ మంత్రిని కూడ నియమించకపోవడం అనేది వాళ్ళకు విద్యా వ్యవస్థ పట్ల ఉన్న డొల్లనీతిని స్పష్టం చేస్తుందన్నారు. విద్యాశాఖ మంత్రి లేక ప్రైవేట్ ,కార్పొరేట్, విద్యా సంస్థల శక్తులు ఇష్టానుసారంగా విద్యార్థుల నుంచి ఆర్థిక దోపిడి చేస్తున్నారు. ఇది ఇలాగే కొనసాగితే పేద,బలహీన వర్గాలు విద్యకు దూరమయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు.



# బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

- వ్యాయామ ఉపాధ్యాయ సంఘం నేతలు

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** రంగారెడ్డి జిల్లా ఉపాధ్యాయ బదిలీలు , పదోన్నతులు చేపట్టాలని ఉపాధ్యాయ నాయకుడు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ఆదివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా తెలంగాణా పిడి, పిఈటిల సంఘము నాయకుడు బాబయ్య , మహ్మద్ సాబేర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో సంవత్సరాల నుండి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్నప్పటికీ మిగతా ఉపాధ్యాయుల కంటే తక్కువ హోదా,తక్కువ జీతం తీసుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా పిఈటి లను స్కూల్ అసిస్టెంట్ , పీడీలుగా పదోన్నతి కల్పించి 25 ఎండ్ల గోసను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీర్చారన్నారు. ఈ సందర్భంగా సిఎం కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదోన్నతుల, బదిలీల షెడ్యూల్ లోనే రంగారెడ్డి జిల్లాలో పదోన్నతులు, బదిలీలు చేపట్టి జిల్లా ఉపాధ్యాయులకు అన్యాయం జరగకుండా చూడాలని వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి తప్పనిసరిగా అన్ని సమస్యలు అధికారులు పరిష్కరించి అందరికి న్యాయం చేస్తారని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘం నాయకులు పాల్గొన్నారు.



# పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడుగా దొడ్ల రామిరెడ్డి

**కూకట్ పల్లి విశాలభారతి:** డివిజన్ పరిధిలో పాపిరెడ్డి నగర్ రెడ్డి సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశంలో డివిజన్ పరిధిలోని స్థానిక రెడ్డి సోదరులు ఏకగ్రీవంగా అదే ప్రాంతానికి చెందిన దొడ్ల రామ్ రెడ్డిని అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రెడ్డి సంక్షేమ సంఘం సోదరులు దొడ్ల రామిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తెలిపారు. ఈ మేరకు డివిజన్ పరిధిలో ఎవరికి ఏ సమస్య తలెత్తినా తన వంతు కృషి చేస్తానని, అదేవిధంగా సంక్షేమ సంఘంలో సభ్యులందరికీ అధికారులు, ప్రజా ప్రతినిధులు సహకరం అందించి సంఘం అందరి సహకాంతో అన్ని నవిధాల అభివృద్ధి చేసుకుందామని హామీ ఇచ్చారు. సంక్షేమ సంఘం ఎన్నికలలో రామిరెడ్డి గెలుపొందడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కార్మికుల సంక్షేమానికి కృషి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు ,విశాలభారతి:** కార్మికుల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నామని, కార్మికులు యాజమాన్యం మధ్య ఆరోగ్యకరమైన సంబంధాలు ఉన్నప్పుడు పరిశ్రమ అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పెన్నార్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ పరిశ్రమ యాజమాన్యం ప్రతి ఏటా బిహెచ్ ఈఎల్ టౌన్ షిప్ లో నిర్వహించిన చౌడమ్మ దేవి పూజా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పరిశ్రమ యాజమాన్యం, కార్మికులతో కలిసి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్టియు అధ్యక్షులు రాంబాబు, పరిశ్రమ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, పరిశ్రమ డైరెక్టర్ లావణ్య కుమార్, మానవ వనరుల విభాగం అధిపతి సత్యనారాయణ, కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.



# రైతు రుణమాఫీ చరిత్రత్మాకం

**తుర్కయంజాల్, విశాలభారతి:** తెలంగాణ సర్కార్ రైతు రుణమాఫీ పై తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకం అని టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏక కాలంలో రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామని ప్రకటించడంతో తుర్కయంజాల్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రైతు రుణమాఫీ నిర్ణయం చారిత్రాత్మకం అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, కౌన్సిలర్ కాకుమాను సునీల్, కౌన్సిలర్ బొక్క రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామ భీంరెడ్డి, కుంట గోపాల్ రెడ్డి, జుల్ ఖాదర్ అలీ, నారని శేఖర్ గౌడ్, జొన్నాడ జంగారెడ్డి, గుండా నరసింహ, డంగు రమేష్, రామయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభాకర్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్

**కూకట్ పల్లి, విశాలభారతి:** బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని ఆంజనేయనగర్ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు మరియు మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్ మరియు కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ విచ్చేసి శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి వెంకటేష్ చౌదరి, మూసాపేట్ సడివిజన్ అధ్యక్షులు అంబాటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు హరినాథ్, కె నాగరాజు రావు, పవన్ కుమార్, సుభాష్, జస్వంత్, పృథ్వీరాజ్, పాండు తదితరులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయం

- సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**బాల్కొండ,విశాలభారతి:** రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయమని ఏక కాలంలో పంట రుణమాఫీ చేసిన, చేయనున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం రహత్ నగర్, పల్లికొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు అన్నారు. రైతులకు ఏక కాలంలో రూ.2లక్షల పంట రుణమాఫీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపినందుకు ఆ గ్రామాల్లో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఇంచార్జి సేవలాల్ నాయక్, అధ్యక్షుడు మదన్ నాయక్, మహిళా అధ్యక్షురాలు సుమ తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం చిత్రపటాలకు పాలాభిషేకం

- రుణమాఫీ ఆమోదంపై రైతుల హర్షం

**చిగురుమామిడి, విశాల భారతి:** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో రైతుల ఆధ్వర్యంలో రైతుల రుణ మాఫీ పై ఆమోదం పొందడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చిత్రపటానికి ఆదివారం పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. 2022 మే 6న వరంగల్ లో రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ రుణ మాఫీ హామీ ఇచ్చారని, ఆ హామీని అమలు చేస్తున్నట్లు ప్రకటించడంతో రైతుల్లో సంతోషం ఉట్టిపడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు హామీ ఇచ్చినట్లుగా 2లక్షల రుణమాఫీ అమలు ప్రాసెస్‌ను మొదలుపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఠాకూర్ నరేందర్ సింగ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కాంతాల మైపాల్ రెడ్డి, తదిరులు పాల్గొన్నారు.



# మహనీయల పోరాటమే సమాజానికి స్ఫూర్తిదాయకం

**సికింద్రాబాద్, విశాలభారతి:** ఓయూ న్యాయ కళాశాల ఆవరణలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి పూలమాల వేసి నివాళులర్పించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జాక్ స్టేట్ ప్రెసిడెంట్ వలిగొండ నరసింహ పొలిటికల్ సైన్స్ రీసెర్చ్ స్కాలర్ మాట్లాడుతూ.. సమాజంలో మహనీయల పోరాటమే సమాజానికి స్ఫూర్తిదాయకం ఆర్థిక, సామాజిక, విద్య, వైద్యం పౌరుల ప్రాథమిక హక్కులు సమాజంలో ఎంతటి లక్ష్యాన్ని అయినా సాధించాలంటే జ్ఞానమే శరణ్యం కాబట్టి, జ్ఞాన మాల కార్యక్రమంలో ప్రతి ఒక్కరి పాత్ర చాలా ముఖ్యమైనది. సామాజిక బాధ్యతతో విద్య ప్రాముఖ్యతను ప్రజలను చైతన్య పరిచే విధంగా సమాజంలో చిరస్థాయిగా నిలిచిపోయే జ్ఞాన ప్రచారంలో సమ సమాజ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ పందిరి రవికుమార్ , వేదాంత మౌర్య SSF స్టేట్ సెక్రటరీ ,జంతుక శంకర్, ఓయూ విద్యార్థి నాయకులు పార్థు, కళ్యాణ్ నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ బంజారా ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి




**బాల్కొండ,విశాలభారతి:** మన భాషని రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చాలని లంబాడి హక్కుల పోరాట సమితి నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు చౌహన్ మోహన్ నాయక్ అన్నారు. ఆదివారం నిజామాబాద్ జిల్లాలోని ప్రెస్ క్లబ్‌లో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూలై 1, 2024న జరిగే జాతీయ బంజారా ఆత్మీయ సమ్మేళనంకు దేశం నలుమూలల నుండి గోర్ సమాజ్ వారు వస్తున్నారు. కాబట్టి బంజార నాయక్, కార్బరీ, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, లంబాడి జాతికి సంబందించిన అన్ని సంఘాల సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పేర్మల్ నాయక్ జిల్లా సంఘ నాయకుడు, భీంగల్ మండల అధ్యక్షుడు సేవలాల్ నాయక్, నిజామాబాద్ రూలర్ యువ మండల అధ్యక్షుడు బనావత్ ప్రేమ్ దాస్, తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం

**దేవరుప్పుల, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర రైతన్నలకు ఏక కాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీని రేవంత్ సర్కార్ ప్రకటించినందుకు పాలకుర్తి నియోజక వర్గం,దేవరుప్పుల మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ నాయకులు,యువజన నాయకులు, మహిళా నాయకురాళ్ళు, అభిమానులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సోంమల్లయ్యను పరామర్శించిన శ్రీకాంత్ గౌడ్

**దేవరుప్పుల, విశాలభారతి:** కోలుకొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ జనగామ జిల్లా యువజన నాయకుడు కోతి ప్రవీణ్ తండ్రి కోతి సోంమల్లయ్య కాలుకు శస్త్ర చికిత్స చేయగా ఈ విషయం తెలుసుకుని కోలుకొండ గ్రామంలో ఆయనను జనగామ జిల్లా బిఆర్ఎస్ నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట గ్రామ పార్టీ అధ్యక్షుడు గనుపాక ఏల్లేష్,కొడకండ్ల ఏఎంసి డైరెక్టర్ యాకస్వామి,మండల నాయకులు ఎండి కాషీం ,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాచర్ల బాబు,రామ్మూర్తి ,నలుగురి పరుశరాములు,చింత నరేష్,చీకట్ల కుమార్, భాష్యంపెల్లి రాజు, శ్రావణ్, అశోక్, తదితరులున్నారు.

## మొదలైన ముంపు బాధలు

- **మున్సిపాలిటీ కమిషనర్ అసలు ఉన్నారా?**



**మణుగూరు, విశాలభారతి :** కాలం కనికరించదు, పాలకులు పట్టించుకోరు, అదే అదనుగా అధికార యంత్రాంగం నిర్లక్ష్యం, ఇదంతా ఇప్పటికిప్పుడు జరిగింది కాదు. గోదావరి పరివాహక ప్రాంతంలో ప్రతియేటా ముప్పే, గోదావరి గట్టునున్న గ్రామాలను వరద ముప్పు ఏమాత్రం విడిచిపెట్టడం లేదు. వర్షాకాలం మొదలు కావడంతో ఈసారి కూడా ముంపు బాధలు తప్పవేమోనని మణుగూరు పట్టణ వాసుల్లో మొదలైంది పట్టణంలో శని వారం కురిసిన వర్షానికి పట్టణం పురవీధుల్లో వర్షపు నీరు డ్రైనేజీల్లో నిండిపోయి రోడ్డు మీదకు రావడం వలన ప్రయాణికులకు అంతరాయంగా మారింది.డ్రైనేజీలో ఉన్న చెత్తాచెదారం దుర్వాసనలతో రోడ్డు పైకి రావడం వలన ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. మణుగూరు పట్టణ మడిబొడ్డులో సత్య భాస్కర థియేటర్స్ అందులో రోడ్డుపై రెండు అడుగుల లోతుతో వరద ప్రవహిస్తుంది. ఈ చిన్న వర్షానికి రోడ్లు మొత్తం వర్షపు నీటితో దిగ్బంధనం జరిగితే రాబోయే వర్షాకాలంలో ఇంకా ఎలా ఉంటుందో తెలియనటువంటి పరిస్థితి. మున్సిపాలిటీ సిబ్బంది,అధికారులు మణుగూరు పట్టణంలో వేసవి కాలంలోనే వర్షాకాలంలో వచ్చేటువంటి పరిస్థితుల్ని అధ్యయనం చేసి పరిశీలించి ఆ సమస్యలను పరిష్కరించాల్సినటువంటి అధికారులు నిమ్మకు నేరెత్తినట్టుగా వ్యవహరించడం వలన ఇలాంటి పరిస్థితులు దాపరిస్తున్నాయని, ఇది కచ్చితంగా మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యమేనని
పట్టణ వాసులు ఆరోపిస్తున్నారు.
మున్సిపాలిటీ కమిషనర్ అయ్యా నీవు ఎక్కడ ఉన్నావు అంటూ ఒక్కసారి మా వాడలు,వీధులు చూసి వెళ్ళమని ప్రజలు వాపోతున్నారు.



## ఘనంగా ఊజ్జివ ఆరాధనా

- **బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్**

**సూర్యాపేట, విశాలభారతి:** జిల్లా కేంద్రం సమీపంలోని స్థానిక ఖాసీంపేట 4వ వార్డు సూర్యాపేట నందు బేతెస్థ మినిస్ట్రీస్ ఉజ్జివ ఆదివారపు ఆరాధనా బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్, కరుణ శ్రీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగికులుగా పాస్టర్ ఎన్ జి.రాఫా పాల్గొని క్రీస్తూ బోధనలు ప్రవచనాలు 600 మంది భక్తులకు బోదించారు, అనంతరం రోగులకొరకు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు,ఈ కార్యక్రమంలో పాస్టర్ కొమ్ము హోసన్నా, పి. జాన్ మార్క్, తీతు,యేసుపాదం, కళింగ రెడ్డి, సుధాకర్,అబ్రాహాము, పేతురు,బాబు, కిరణ్, ఉపేందర్,తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా గంగమ్మ జాతర

**నడిగూడెం విశాలభారతి:** గ్రామంలోని గంగమ్మ తల్లి జాతర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండల కేంద్రంలో యాదవ కులస్తులు గంగమ్మ తల్లి జాతర పురస్కరించుకొని వేళా తాళాలతో డీజే లతో గంగమ్మ తల్లి విగ్రహాలను గ్రామ వీధుల గుండా భారీ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదవ కుల పెద్దలు, యాదవ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన రోడ్లను త్వరగా పూర్తి చేయాలి



**నడిగూడెం, విశాలభారతి:** కోదాడ హుజూర్ నగర్ నియోజకవర్గాల్లో మంజూరైన నూతన రహదారులకు టెండర్లను త్వరగా పూర్తి చేసి పనులు చేపట్టాలని రాష్ట్ర ఇరిగేషన్, పౌరసరఫరాల శాఖ మాత్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం హైదరాబాద్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో కోదాడ శాసన సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డితో కలిసి కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో మంజూరైన పనులపై ఆర్అండ్‌బి శాఖ సీఈ మోహన్‌నాయక్, భవనాల శాఖ సీఈ రాజేశ్వర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న పనులు ,19 జూన్ న శంఖుస్థాపన చేసిన పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని సూచించారు. రెండు నియోజకవర్గాలకు సంబంధించిన నూతనంగా మంజూరైన డబుల్ రోడ్ల నిర్మాణ పనులకు సంబంధించిన టెండర్లును త్వరగా పూర్తి చేయాలని కోరారు. అనంతగిరి నుండి చనుపల్లికి డబుల్ రోడ్డుకు రూ. 20 కోట్లు, బరఖత్‌గూడెం నుండి కాగిత రామచంద్రపురం వరకు డబుల్ రోడ్డుకు రూ.20కోట్లు, నేషనల్ హైవే 9 నుండి మోతె వరకు డబుల్ రోడ్డుకు రూ. 25 కోట్లు, మల్లారెడ్డిగూడెం నుండి రేవూరు మీదుగా రామాపురం వరకు డబుల్ రోడ్డుకు రూ. 20 కోట్లు, అమరవరం నుండి అలింగాపురం వరకు డబుల్ రోడ్డుకు రూ. 23 కోట్లు, నేరేడుచెర్ల నుండి దూపాడు వరకు డబుల్ రోడ్డుకు రూ. 26 కోట్లు, మంజూరు అయినట్లు తెలిపారు.



## మానవత్వం చాటుకున్న మంత్రి పొంగులేటి

**సూర్యాపేట, విశాలభారతి:** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరోమారు తన మానవత్వాన్ని చాటుకున్నారు. తన ఖమ్మం జిల్లా పర్యటనను ముగించుకుని ఆదివారం సాయంత్రం కూసుమంచి నుంచి హైదరాబాద్ వెళ్తున్న క్రమంలో సూర్యాపేట జిల్లాలోని చివ్వెంల మండల కేంద్రంలో కారుని ప్రమాదవశాత్తు బైక్ ఢీకొన్న ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో ద్విచక్రం పైన ప్రయాణిస్తున్న వాహనదారుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్న సంఘటనను గమనించిన మంత్రి పొంగులేటి హుటాహుటిన తన కాన్వాయిని ఆపి తన కాన్వాయిలోని ఓ వాహనంలో క్షతగాత్రున్ని స్థానికంగా ఉన్న ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. యాక్సిడెంట్లో గాయపడ్డ వారి ప్రాణాలను కాపాడడంలో మంత్రి పొంగులేటి తన వంతు సాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. స్థానిక ప్రజలు, క్షతగాత్రుని కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతికి మంత్రి పదవి ఇవ్వాలి

- **రైతు ను రాజుగా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే**
- **మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వేపూరి సుధీర్**



**నడిగూడెం, విశాలభారతి:** కోదాడ నియోజకవర్గ శాసన సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి గారికి రాష్ట్ర క్యాబినెట్ మంత్రి పదవి కల్పించాలని మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వేపూరి సుధీర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడచిన 30 సంవత్సరాల నుండి కోదాడ నియోజకవర్గంలో గెలిచిన ఓడిన అధికారం ఉన్న లేకున్నా నీతి నిజాయితీగా మచ్చలేని నాయకురాలుగా అనునిత్యం అభివృద్ధి కోసం ప్రజల కోసం పనిచేస్తూ తనకు కేటాయించిన నిధులను 100 శాతం నియోజకవర్గంలో ఉన్న గ్రామాల అభివృద్ధికి కేటాయించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడుపుతున్నారన్నారు మహిళా నాయకురాలుగా ప్రజలకు అందుబాటులో ఉండి నిరంతరం ప్రజా సేవ చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతికి మంత్రి పదవి ఇవ్వాలని తద్వారా మరింత అభివృద్ధి జరుగుతుందని ఆయన తెలిపారు అప్పుడు ఇప్పుడు ఎప్పుడైనా దేశంలో రాష్ట్రంలో ఉన్న రైతులకు వెన్నును దండుగా ఉండి రైతును రాజుగా చూసేది చూసింది చూడబోయేది కాంగ్రెస్ పార్టీనే అన్నారు ఏకకాలంలో రుణమాఫీ చేయటం హర్షనియమని గతంలో ఒకేసారి రుణమాఫీ చేసిన ఘనత గతంలో ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ చేసిందన్నారు గడచిన పది సంవత్సరాలు బిజెపి బి ఆర్ ఎస్ ప్రభుత్వాలు రైతులను నట్టేట ముంచాయన్నారు వారి కేవలం వ్యాపారస్తులకు మాత్రమే రుణమాఫీలు చేస్తారని ఎద్దేవా చేశారు.



## చిన్న వర్షానికే అతలాకుతులమైన చాకలి ఐలమ్మ నగర్

- **రాకపోకలకు తీవ్ర అంతరాయం**
- **కులవృత్తి చేసే వారిపై ప్రభుత్వం చిన్నచూపు**

**మణుగూరు, విశాలభారతి:** ఓట్ల కోసం వచ్చే నాయకులు మెప్పుకోసం వచ్చి అధికారులు తప్ప అభివృద్ధి చేసే నాధుడే కరువయ్యారు. మణుగూరు మున్సిపాలిటీ రాపర్తి ధర్మన్న రజక సంఘ అధ్యక్షులు ఆధ్వర్యంలో రజకులందరూ జిల్లాలోనే ఎక్కడా లేని విధంగా ఒకే చోట రజక కుటుంబాలు కలిసి చాకలి ఐలమ్మ నగర్ కాలనీ ఏర్పాటు చేసుకొని నివసిస్తున్నారు. చాకలి ఐలమ్మ నగర్ నందు గత 30 సంవత్సరాలుగా 30 కుటుంబాలు పిల్లజల్లతో కలిసి ఇక్కడ నివసిస్తున్నారు. వీరందరూ కేవలం రజక వృత్తి పైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు . మునిసిపాలిటీ అధికారులకు ప్రజా ప్రతినిధులు ఎందుకో చిన్న చూపుగా చూస్తున్నారు. మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం వలన ఈ ఐలమ్మ నగర్ నందు ఎటువంటి అభివృద్ధికి నోచుకోకుండా ఇలానే కుంటునబడిపోతుంది. మునిసిపాలిటీకి అతి దగ్గరలో ఉండి నేటికీ అభివృద్ధి లేక కనీసం సౌకర్యాలు లేక ఊరినే పక్కకు పడేశారు.

## రైతు రుణమాఫీ ఓ చారిత్రాత్మక ఘట్టం

- **ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న**



**సూర్యాపేట, విశాలభారతి:** తెలంగాణలో ఏక కాలంలో రైతు రుణమాఫీ అనేది ఓ చారిత్రాత్మక ఘట్టమని, రైతన్నలకు భరోసాగా ఉన్నామని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన ఈ తార్కాణమే అందుకు నిదర్శనమని ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అభిప్రాయ పడ్డారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రైతు రుణమాఫీ నిర్ణయాన్ని హర్షం వ్యక్తం చేస్తూ ఆయన మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి తో కలిసి సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మల్లన్న మాట్లాడుతూ వ్యవసాయం పండుగలా చేయాలని, రైతే రాజు అనే నినాదాన్ని నిజం చేస్తామనే సీఎం పట్టుదలతో ఉన్నట్లు స్పష్టం చేశారు. అనంతరం దామోదర్ రెడ్డి మాట్లాడుతూ తానూ ఒక రైతు బిడ్డగా, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిగా రైతన్నకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

## లంబాడి ఐక్యవేదిక డోర్నకల్ ఇన్చార్జిగా ప్రవీణ్ నాయక్

- **లంబాడి ఐక్యవేదిక కోఆర్డినేటర్ రమేష్ నాయక్ కి ధన్యవాదాలు**



**డోర్నకల్, విశాలభారతి:** ఎలమంచిలి తండ గ్రామ పంచాయతీకి చెందిన బానోతు ప్రవీణ్ నాయక్ ను లంబాడి ఐక్యవేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు రమేష్ నాయక్ డోర్నకల్ నియోజకవర్గం ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించడం జరిగింది. ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ లంబాడీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్, రాష్ట్ర కోఆర్డినేటర్ రమేష్ నాయక్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది. నా మీద నమ్మకంతో రాష్ట్ర అధ్యక్షులు నన్ను డోర్నకల్ లంబాడి ఐక్యవేదిక ఇన్చార్జిగా నియమించినందుకు వారి యొక్క నమ్మకాన్ని ఎక్కడ వృధా కాకుండా జాతి కోసం జాతి తోడ్పాటు కోసం పనిచేస్తానని, డోర్నకల్ నియోజకవర్గంలో జాతి ఐక్యతను పెంపొందించే లక్ష్యంగా పనిచేస్తూ, లంబాడి ఐక్యవేదిక అనేది రాజకీయ పార్టీలకు అతీతంగా ఏ రాజకీయ పార్టీకి లోబడి పని చేయనని తెలియజేస్తూ ఇప్పుడున్న ప్రభుత్వం అయినా సరే మా లంబాడి జాతి బిడ్డలక గ్వార్ బొలి ని రాష్ట్ర భాషగా గుర్తింపు కోసం మరియు రాజ్యాంగంలో 8 వ షెడ్యూల్ లో చేర్పించడానికి పాటు పడడం, సేవాలాల్ మహరాజ్,శీతల,తీజ్ లాంటి గోర్ ధర్మానికి చెందిన పండగల ను రాష్ట్ర జాబితా లో చేర్పించి వాటిని సెలవు దీనాలుగా పరిగణించాలి. గోర్ ధర్మ వ్యాప్తి అందులో భాగంగా ప్రతి తండాలో గ్వార్ ధామ్ ల ప్రతిష్టాపన (సేవాలాల్ మహరాజ్,హాతిరం మహరాజ్,సాతి యాడి.ప్రతి తండా పంచాయతీకి రెవిన్యూ పంచాయతీగా గుర్తించలి, వాటిలో కమ్యూనిటీ హాల్ లను స్థాపించాలి. కర్ణాటక తరహాలో తండా డెవలప్మెంట్ బోర్డ్ స్థాపన కు కృషి చేయాలన్నారు. చెల్లప్ప కమిషన్ సూచన మేరకు మైదాన ప్రాంత ఐటిడిఏల ఏర్పాటుకు కృషి చేయడం, టాక్ ట్రైబల్ అడ్వైజరి కౌన్సిల్ ను పూర్తి స్థాయిలో పని చేసే విదంగా చొరవ తీసుకోవడం, ప్రతి జిల్లా కేంద్రంలో గిరిజన భవన్ స్థాపించి గిరిజన స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.



## సూర్యాపేటలో బీఆర్ఎస్ కు భారీ షాక్

**సూర్యాపేట, విశాలభారతి:** మండలంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణా రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వైట్ హౌజ్ లో ఆదివారం సూర్యాపేట మండల ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్ నాయుడుతో పాటు సుమారు వంద మంది కాంగ్రెస్ పార్టీలో చేరినారు. పార్టీలో చేరిన సూర్యాపేట మండల ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్ నాయుడుతో పాటు పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్లోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో నాయకులు గోగిరెడ్డి వెంకటరెడ్డి, బొడ్డు రవీందర్, కందుల కుశలవ రెడ్డి, సూరం దామోదర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, వెంకటరెడ్డి, మోహన్ రెడ్డి, బీరవోలు లక్ష్మారెడ్డి,నరేందర్ రెడ్డి, అజిత్ రెడ్డి, వెంకట్ నర్సింహారెడ్డి, నాగిరెడ్డి మారం శేశిరెడ్డి, కందుల శ్రీనివాస్ రెడ్డి, పోలోజు ఉప్పలయ్య చారి, గంగా అమృత రెడ్డి, గొల్ల రమేష్ సుమారు 100 మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత సకిని రామచంద్రయ్య మృతి



**మణుగూరు, విశాలభారతి :** ఆదివాసి తెగల కథలతో వినిపించే " కంచు మేళం కంచు తాళం" వాయిద్యం ఆగిపోయింది. కంచు మేళం కంచు తాళం వాయించే కళాకారులలో చిట్టచివరి వాడిగా గుర్తింపు తెచ్చుకున్న సకిని రామచంద్రయ్య అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ తీవ్ర అస్వస్థకు గురయ్యారు. ఆదివారం తన స్వగృహంలో చివరి శ్వాస విడిచారు. ఆదివాసి ముద్దుబిడ్డగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకొని కంచు మేళం కంచు తాళం వాయిద్యం వాయిస్తూ అనేక అవార్డులను ఆయన సొంతం చేసుకున్నారు. 2022 సంవత్సరంలో అప్పటి రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు కూడా అందుకున్నారు "కంచు మేళం కంచు తాళం" వాయిద్యంలో దక్షిణ భారతదేశం నుంచి ఈ అత్యున్నత అవార్డును అందుకున్న ఏకైక వ్యక్తిగా సకిని రామచంద్రయ్య కావడం గమనార్హం. మేడారం జాతరలో ప్రధాన ఘట్టమైన చిలకలగుట్ట నుంచి సమ్మక్కను గద్దెలపైకి తరలించే సమయంలో కీలకంగా వ్యవహరించే వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్నాడు ఆదివాసి బిడ్డగా కంచు మేళం కంచుతానం వాయిద్యం వాయిస్తూ ఆదివాసి కట్టు బొట్టు కథలు వినిపిస్తూ రాష్ట్రంలో ఎందరినో ఆశ్చర్యపరిచారు తెలంగాణ రాష్ట్రం గత ముఖ్యమంత్రి కేసీఆర్ సైతం రామచంద్రియని ఎంతో అభినందించి, శకుని రామచంద్రయ్యకు కోటి రూపాయల నజరానా జిల్లా కేంద్రంలో 426 గజాల ఇంటి స్థలం కూడా కేటాయించారు. తెలంగాణ ప్రభుత్వం గుర్తించినందుకు ఎంతో సంతోషపడ్డారు కానీ ఆ సంతోషం మూడు నెలల ముచ్చటగానే మిగిలిపోయింది. గత ప్రభుత్వ హామీలను అమలు చేయాలని ప్రభుత్వానికి ఎన్నో సార్లు వినతి పత్రం కూడా అందజేశారు. దీంతో గత ప్రభుత్వం సఖిని రామచంద్రయ్యకు తన కుటుంబానికి తీవ్ర అన్యాయం చేసిందని పలువురు వాపోతున్నారు. ప్రకటించిన నజరానా, ఇంటి స్థలం నేటికి రామచంద్రయ్యకు అందకపోవడంతో కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## సీసీ రోడ్ల పనులకు ప్రొసీడింగ్స్ అందజేత

- **మంచాల జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి**




**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** మంచాల మండలంలోని బోడకొండ గ్రామంలో మంచాల జెడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి సీసీ రోడ్డు పనులకు రూ.5 లక్షలు ప్రొసీడింగ్ ను అంబోత్ లచ్చిరాం నాయక్ కు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మర్రి నిత్య మాట్లాడుతూ ప్రభుత్వ హయాంలో మంచాల మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. అభివృద్ధికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు జాటోత్ బిచ్చు నాయక్,చిన్న తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల ప్రయాణంలో కృతికి సవాళ్లు..

బాలీవుడ్ లో కృతి సనన్ కెరీర్ ఇప్పుడే రేంజ్ లో దూసుకుపోతుందో చెప్పాల్సిన పనిలేదు. ఇటీవలే 'ది క్రూ'తో మరో భారీ సక్సస్ ఖాతాలో వేసుకుంది. మరో ఇద్దరు ముగ్గురు భామలతో కలిసి నటించినా సోలో గానూ బాక్సాఫీస్ వద్ద సత్తా చాటగల నటి అని ప్రూవ్ చేసుకుంది. దీంతో అమ్మడికిప్పుడు ఆ రకమైన అవకాశాలు వరిస్తున్నాయి. అంతకుముందు జాతీయ ఉత్తమ నటిగానూ అవార్డులు..రివార్డులు అందుకుంది. ఇదంతా ఇప్పుడు. మరి ఒకప్పుడు కృతి కెరీర్ ఎలా సాగిందంటే? బాలీవుడ్ లో ఛాన్సు కూడా రాలేదు. అమ్మడి తొలి పరిచయం తెలుగు సినిమాతోనే జరిగింది. మహేష్ హీరోగా నటించిన 'వన్' సినిమాలో నటించింది. ఆ సినిమా భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన పరాజయం చెందింది. అటుపై బాలీవుడ్ లో 'హీరోపంటి' అనే సినిమా చేసింది. ఆ సినిమా బాగానే ఆడింది. కానీ అనుకున్న విధంగా అవకాశాలు రాలేదు. ఇదే క్రమంలో తెలుగులో నాగచైతన్య సరసన 'దోచెయ్' లో నటించింది. ఇది కూడా ఫ్లాప్ అయింది. దీంతో తెలుగు పరిశ్రమలో అమ్ముడు ఐరన్ లెగ్ అనే విమర్శ ఎదుర్కుంది. అటు బాలీవుడ్ లోనూ సరైన అవకాశాలు రాక, వచ్చినా అవి సరిగ్గా ఆడకపోవడంతో కొన్నాళ్ల పాటు బ్యాడ్ ఫేజ్ ని చూసింది. రకరకాల విమర్శలు, సవాళ్లు, అవమానాలు ఎన్నో ఎదుర్కుంది.ముఖ్యంగా సొంత బాలీవుడ్ పరిశ్రమే తనని చిన్న చూపుగా చూసిందనే భావన పలుమార్లు వ్యక్త పరిచే ప్రయత్నంచేసింది. Also Read - జనసేనానితో టాలీవుడ్ పెద్దల భేటీ తాజాగా తన పదేళ్ల జర్నీని ఉద్దేశించి ఇవే సంఘటనలు గుర్తు చేసుకుంది. అయితే ఇలా సక్సస్ అవ్వడానికి కారణంగా తన పని మాత్రమే అంటోంది. ఎన్ని విమర్శలు , అవమానాలు ఎదురైనా పని చేసుకుంటూ వెళ్లిపోవడం వల్లే ఈ రోజు ఇంత గొప్ప స్థానంలో ఉన్నాను అంది. తాను నమ్మిన కష్టం, ప్రతిభ మాత్రమే అవకాశాలు కల్పిస్తుందని చెప్పకొచ్చింది. ఏ పని చేసినా అది వృత్తిగతమైనది అయినా ..వ్యక్తిగతమైనా అంకిత భావంతో పనిచేయడం ముఖ్యమని ఈ పదేళ్ల జర్నీలో ఎంతో తెలుసుకున్నాని తెలిపింది.






# 25న 'భారతీయుడు 2' ట్రైలర్

యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ తో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థ రెడ్ జెయింట్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మించిన భారీ బడ్జెట్ చిత్రం 'భారతీయుడు 2'. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో జూలై 12న ఈ చిత్రం గ్రాండ్ లెవల్లో రిలీజ్ కానుంది. చిత్ర యూనిట్ ప్రమోషనల్ ప్లానింగ్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఈ క్రమంలో జూన్ 25న 'భారతీయుడు 2' ట్రైలర్‌ను తెలుగు, తమిళ, హిందీ భాషల్లో విడుదల చేస్తున్నారు. 'భారతీయుడు 2' మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్మెంట్స్ ఎల్ఎల్‌పి, సీడెడ్ హక్కులను శ్రీలక్ష్మి మూవీస్ సంస్థలు దక్కించుకున్నాయి. 'భారతీయుడు 2' ట్రైలర్ అనౌన్స్‌మెంట్ డేట్‌ను తెలియజేస్తూ మేకర్స్ పోస్టర్‌ను విడుదల చేశారు. అందులో ముసలి పాత్రలోని కమల్ హాసన్ ట్రాలీ బ్యాగ్‌తో మెట్లు ఎక్కుతున్నారు. అంటే పోస్టర్‌తో ట్రైలర్ వచ్చేస్తుందనే విషయాన్ని సింబాలిక్‌గా చక్కగా చెప్పినట్లుంది పోస్టర్ చూస్తుంటే. అవినీతికి వ్యతిరేకంగా పోరాటం చేసిన సేనాపతిగా 'భారతీయుడు' చిత్రంలో కమల్ హాసన్ మెప్పించారు. ఇప్పుడు దీనికి కొనసాగింపుగా 'భారతీయుడు 2' రానుంది. మూవీపై భారీ ఎక్స్‌పెక్టేషన్స్ నెలకొన్నాయి. సేనాపతిగా మరోసారి కమల్ హాసన్ బాక్సాఫీస్ రికార్డులను తిరగరాయబోతున్నారోనంటూ అభిమానులు, సినీ ప్రేమికులు, ట్రేడ్ వర్గాలు సహా అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'భారతీయుడు 2' సినిమాపై ఉన్న అంచనాలకు అనుగుణంగానే ప్రమోషనల్ ప్లానింగ్‌తో టీమ్ కంటెంట్‌ను ప్రేక్షకులకు అందిస్తోంది. కమల్ హాసన్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న ఈ చిత్రంలో సిద్ధార్థ్, కాజల్ అగర్వాల్, రకుల్ ప్రీత్ సింగ్, ప్రియా భవానీ శంకర్, ఎస్.జె.సూర్య, బాబీ సింహ తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# 'మిస్టర్ బచ్చన్' కాశ్మీర్ వ్యాలీలో మెలోడీ డ్యూయెట్ సాంగ్ షూట్

మాస్ మహారాజా రవితేజ, బ్లాక్ బస్టర్ డైరెక్టర్ హరీష్ శంకర్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ "మిస్టర్ బచ్చన్" ప్రస్తుతం బ్యూటీఫుల్ కాశ్మీవ్యాలీలో టీం సాంగ్ షూట్ జరుపుతోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఇప్పటికే 90% షూటింగ్ పూర్తి చేసుకుని ముగింపు దశకు చేరుకుంది. తాజా షెడ్యూల్‌లో రవితేజ, భాగ్యశ్రీ బోర్స్ పై బ్యూటీఫుల్ మెలోడీ డ్యూయెట్ ని షూట్ చేస్తున్నారు. ఈ పాటకు స్టార్ కొరియోగ్రఫర్ శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. కాశ్మీర్‌లోని అద్భుతమైన లొకేషన్ లో ఈ పాట చిత్రీకరణ గత నాలుగు రోజులుగా కొనసాగుతోంది. ఈరోజు ఈ సాంగ్ షూట్ చివరి రోజు. లొకేషన్ సెలెక్షన్, సాంగ్ జానర్ సినిమాలో విజువల్ ఫీస్ట్, ఎమోషనల్ ఎలిమెంట్ ని యాడ్ చేస్తోంది. 90% చిత్రీకరణ పూర్తి కావడంతో, మిగిలిన పార్ట్స్ ని చిత్రీకరించే దిశగా టీమ్ శరవేగంగా పని చేస్తోంది. రవితేజ, హరీష్ శంకర్, అద్భుతమైన ప్రొడక్షన్ టీం సక్సెస్ ఫుల్ కాంబినేషన్ లో వస్తున్న "మిస్టర్ బచ్చన్" కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు.



# జూన్ 27న ఆహాలో 'లవ్ మౌళి'

100% తెలుగు ఓటీటీ ఫ్లాట్ ఫామ్ ఆహా తిరుగులేని వినోదాన్ని అందించటంలో ఎల్లప్పుడు ముందుంటుందనటంలో సందేహం లేదు. ప్రతీ వారం కొత్త సినిమాలు, సిరీస్‌లు, షోస్‌ను అందిస్తోంది. అందులో భాగంగా నవదీప్ లేటెస్ట్ ఫిల్మ్ 'లవ్ మౌళి' ఈ లిస్టులో చేరింది. ఈ న్యూ ఏజ్ యూత్ ఫుల్ డ్రామా ఆహాలో ప్రేక్షకులను జూన్ 27 నుంచి అలరించనుంది. అవనీంద్ర దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని సీ స్పేస్, నైరా క్రియేషన్స్, శ్రీకర స్టూడియోస్ నిర్మించాయి. జూన్ 7న 'లవ్ మౌళి' చిత్రం థియేటర్స్‌లో విడుదలైంది. ఓ డిఫరెంట్ కంటెంట్‌ను అందించిన విధానం, నేటి జనరేషన్‌కు కనెక్ట్ అయ్యేలా ఉంది. నవదీప్ తన కెరీర్‌లో బెస్ట్ పెర్ఫామెన్స్‌ను అందించారు. ఆయనలోని నటుడ్ని 2.0 వెర్షన్‌లో చూపించిన చిత్రమిది. వైవిధ్యమైన సినిమాలు చూడాలనే ప్రేక్షకులకు ఈ సినిమా తప్పకుండా నచ్చుతుంది. ఈ అద్భుతమైన సినీ ప్రయాణాన్ని వీక్షించే అవకాశాన్ని వదులుకోవద్దు. జూన్ 27న ఆహాలో లవ్ మౌళి చిత్రాన్ని చూడటానికి సిద్ధం కండి.



# శివ రాజ్‌కుమార్ కన్నడ, తెలుగు బైలింగ్వల్ మూవీ అనౌన్స్‌మెంట్



కన్నడ ఫిల్మ్ ఇండస్ట్రీ "హ్యాట్రిక్ హీరో", కరుణడ చక్రవర్తి శివరాజ్ కుమార్ సౌత్ ఇండియాలో బిజియస్ట్ యాక్టర్స్ లో ఒకరు, లీడ్ రోల్స్ తో పాటు, జైలర్, కెప్టెన్ మిల్లర్. ఇతర ప్రముఖ చిత్రాలలో ప్రత్యేక పాత్రలు చేయడంలో శివన్న పాపులర్. నిన్న శ్రీమతి గీతా శివ రాజ్‌కుమార్ పుట్టినరోజు సందర్భంగా శివ రాజ్‌కుమార్ నెక్స్ట్ మూవీని అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. ఈ కన్నడ తెలుగు బైలింగ్వల్ ఫిల్మ్ ని కార్తీక్ అద్వైత్ దర్శకత్వంలో పద్మజ ఫిలింస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సమర్పణలో భువనేశ్వరి పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్ఎన్ రెడ్డి, సుధీర్ పి నిర్మిస్తున్నారు. మేకర్స్ కొత్తగా విడుదల చేసిన పోస్టర్ ద్వారా శ్రీమతి గీతా శివ రాజ్‌కుమార్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి, అనౌన్స్ మెంట్ కి పర్సనల్ టచ్ జోడించి, ప్రాజెక్ట్ చుట్టూ ఉన్న ఎక్సయిట్మెంట్ ని పెంచడం ద్వారా మూవీని అనౌన్స్ చేశారు. కార్తీక్ అద్వైత్ గతంలో విక్రమ్ ప్రభుతో 'పాయుమ్ ఒలి నీ యెనక్కు' తమిళ చిత్రానికి దర్శకత్వం వహించాడు. ఈ హైఆక్టేన్ యాక్షన్ థ్రిల్లర్ ప్రాజెక్ట్‌తో శాండల్‌వుడ్‌లోకి అడుగుపెట్టారు, ఇది అతని సెకెండ్ డైరెక్షనల్ వెంచర్.




# రిలీజ్ కు రెడీ అవుతున్న "రేవు"

వంశీ రామ్ పెండ్యాల, అజయ్, స్వాతి భీమిరెడ్డి, ఏపూరి హరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా రేవు. ఈ చిత్రంలో గురు తేజ్, సుమేష్ మాధవన్, హేమంత్ ఉద్భవ్, లీలా వెంకటేష్ కొమ్మూరి ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని సంహిత్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై నిర్మాత డా. మురళీ గింజుపల్లి నిర్మిస్తున్నారు. నవీన్ పారుపల్లి సమర్పకులు గా ఉన్నారు. ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా సీనియర్ ఫిలిం జర్నలిస్ట్ పర్వతనేని రాంబాబు. సినిమా ప్రొడక్షన్ పర్యవేక్షకులుగా సీనియర్ ఫిలిం జర్నలిస్ట్ ప్రభు వ్యవహరిస్తున్నారు. హరినాథ్ పులి దర్శకత్వం వహించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న "రేవు" సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. తాజాగా ఈ మూవీ టీమ్ ఫ్యాషన్ షో మరియు స్పెషల్ పార్టీ నిర్వహించారు. ఈ పార్టీలో చిత్ర బృందం తో పాటు మురళీ మోహన్, ఆర్జీవీ, అనన్య నాగళ్ల, సంపత్ నంది, ఉత్తేజ్ గెస్టులుగా పాల్గొని సందడి చేశారు. మురళీ మోహన్ మాట్లాడుతూ.. రేవుల దగ్గర జీవనం గడిపే మత్స్యకారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉంటారు. ముఖ్యంగా వడ్డీ వ్యాపారులు వారి శ్రమను దోచుకుంటారు. చేపలను వారు చెప్పిన రేటుకే కొనాలని షరతులు విధిస్తారు. మత్స్యకారుల జీవితాల్లోని ఇలాంటి ఇబ్బందులను నేపథ్యంగా ఎంచుకుని రేవు సినిమా చేయడం మంచి ప్రయత్నం. ప్రభు నాకు ఈ సినిమాను అంతా కొత్తవాళ్లు చేస్తున్నారు, బాగా చేశారని చెప్పినప్పుడు ఆసక్తిగా అనిపించింది. ప్రభు మనకున్న ఫిలిం జర్నలిస్టుల్లో ది బెస్ట్ పర్సన్. ఆయనను ఈ సినిమాకు పర్యవేక్షకుడిగా పెట్టుకోవడం మంచి నిర్ణయం. రేవు టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా అన్నారు.

# నీలిరంగు చీరలో అందాల అనసూయ

సోషల్ మీడియా యుగంలో తెలుగమ్మాయిలు కూడా గ్లామర్ షో విషయంలో తగ్గేది లే అంటూ హాట్ హాట్ అందాలతో సందడి చేస్తున్నారు. ఇన్‌స్టాగ్రామ్ లో రెగ్యులర్ గా అందాల ఫోటోలని అప్‌లోడ్ చేస్తూ ఫ్యాన్స్ కి కావాల్సినంత ట్రీట్ ఇస్తున్నారు. బుల్లితెర మహారాణులు సైతం గ్లామర్ షోకి సై అంటున్నారు. వీరికి రోల్ మోడల్ ఎవరంటే వెంటనే యాంకర్ అనసూయ అని చెబుతారు. టెలివిజన్ పై యాంకరింగ్ అంటే అనసూయకి ముందు, అనసూయ తర్వాత అని చెప్పొచ్చు. అంతకు ముందుకి మాటలతో గారడీ చేసే యాంకరమ్మలు తరువాత అందంతో ఆకర్షిస్తూ కుర్రాళ్ళు కూడా టీవీలకి అతుక్కుపోయేలా చేస్తున్నారంటే అనసూయ వేసిన పునాది అని చెప్పాలి. రెగ్యులర్ గా ఇన్ స్టాగ్రామ్ లో ఫ్యామిలీ వెకేషన్ ఫోటోలతో పాటుగా తన హాట్ హాట్ ఫోటోషూట్ లని షేర్ చేస్తూ ఉంటుంది. ఈ ఫోటోలు విపరీతంగా వైరల్ అవుతాయి.. తాజాగా నీలిరంగు చీర కట్టుకొని అనసూయ దిగిన ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోలలో ఆమె అందం కుర్రాళ్ళ మనసులని కొల్లగొట్టే విధంగా ఉందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఇక ఫోటోలపై అనసూయ ఇంటరెస్టింగ్ స్టోరీ కూడా రాసింది, ఒక మహిళగా నన్ను నేను ప్రేమించుకుంటున్నాను. ఒక మహిళగా నన్ను చూసి నేను గర్వపడుతున్నాను. ఒక మహిళగా నన్ను చూసుకొని నేను చాలా ఎగ్జైట్ కి గురవుతున్నాను అంటూ రాసింది.



Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.